## ముఖ్యమంత్రి ఎన్నికల ప్రచార వాహనంలో తనిఖీలు



**హైదరాబాద్,నవంబర్20 :** ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఎన్నికల ప్రచారానికి వినియోగిస్తున్న బస్సులో కేంద్ర ఎన్నికల బలగాలు సోమవారం తనిఖీలు నిర్వహించాయి. ఎన్నికల ప్రచారంలో భాగంగా కరీంనగర్ జిల్లా మానకొండూరులో నిర్వహించనున్న బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభకు హాజరవనున్నారు. ఈ సందర్భంగా సభా ప్రాంగణానికి ప్రగతి రథం బస్సు వెళ్తున్న సమయంలో కరీంనగర్ జిల్లా గుండ్లపల్లి టోల్‌గేట్ వద్ద కేంద్ర బలగాలు నిర్వహించాయి. బస్సును క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఎన్నికల నిబంధనలను అనుసరించి బలగాలకు సిబ్బంది పూర్తిగా సహకరించారు. ఇదిలా ఉండగా.. సీఎం కేసీఆర్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇవాళ నాలుగు బహిరంగ సభల్లో పాల్గొననున్నారు. మానకొండూరు, స్టేషన్‌ఘన్‌పూర్, నకిరేకల్, నల్గొండ నియోజకవర్గాల్లో జరుగనున్న ప్రజా ఆశీర్వాద సభలకు హాజరై ప్రసంగించనున్నారు.

## కాలువలో ఊడిపోయిన ఎస్కేప్ గేటు



**సూర్యాపేట,నవంబర్20 :** సూర్యాపేట జిల్లా మునగాల సమీపంలో సాగర్ ఎడమ కాలువ ఎస్కేప్ గేటు ఊడిపోయింది. కాలువ కోతకు గురవడంతో పంట పొలాలు నీటమునిగాయి. అప్రమత్తమైన అధికారులు ఎడమ కాలువకు నీటి విడుదలను నిలిపివేశారు. కాగా, పోలేనిగూడెం, బేతవోలు తదితర గ్రామాల్లో సుమారు వెయ్యి ఎకరాల్లోకి నీరు చేరింది. రెగ్యులేటింగ్ గేటు తుప్పుపట్టి ప్రమాదకర స్థితిలో ఉన్నప్పటికీ.. ఖమ్మంలోని పాలేరు చెరువు నింపేందుకు నాగార్జున సాగర్ ప్రాజెక్టు అధికారులు నీటిని విడుదల చేశారని రైతులు ఆరోపించారు. అందువల్లే ఈ ఘటన చోటుచేసుకున్నదని చెప్పారు.

## కొనసాగుతున్న బిఆర్ఎస్‌లోకి వలసలు

### మంత్రి జగదీశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో చేరికలు



**సూర్యాపేట,నవంబర్20 :** ఎన్నికల పోలింగ్ సమీపిస్తున్న తరుణంలో సూర్యాపేట నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీలోకి వలసల జాతర కొనసాగుతుంది. పదేళ్ల కాలంలో జరిగిన అభివృద్ధికి మద్దతు తెలుపుతూ, స్వలాభం కోసం చేస్తున్న నీచ రాజకీయాలకు వ్యతిరేకంగా కాంగ్రెస్ , బీఎస్పీలను వీడి ఆ పార్టీల నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారు. తాజాగా గాంధీనగర్ ఎస్సీ కాలనీకి చెందిన శ్రీకాంత్, రుత్విక్ యాకోబు, విజయ్ మధు అనిల్ తో పాటు పెద్ద సంఖ్యలో అంబేద్కర్ యూత్ సభ్యులు మంత్రి జగదీశ్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. మరోవైపు కాంగ్రెస్ నాయకులు అనంతల శ్రీనివాస్ గౌడ్ ఆ పార్టీని వీడి బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. 31 వ వార్డు నుంచి కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు రాపర్తి నాగరాజుతో పాటు 83 మంది యూత్ కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరగా వారికి మంత్రి గులాబీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. అభివృద్ధికి ఆకర్శితులై, తనకు మద్దతుగా పార్టీలో వారికి వచ్చిన వారందరికి కృతజ్ఞతలు తెలిపారు. సూర్యాపేటను దేశంలోనే నెంబర్ వన్‌గ తీర్చిదిద్దడమే తన లక్ష్యమని, జరుగుతున్న అభివృద్ధి యజ్ఞంలో పార్టీలకతీతంగా ప్రజలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ దిలీప్ రెడ్డి, రఫీ, జనార్దన్, అనంతల దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

## ఎన్నికల సమయంలో డ్రామాలు ఆడే నాయకులను నమ్మొద్దు : గంగుల



**కరీంనగర్,నవంబర్20 :** ఎన్నికలు రాగానే మాయమాటలు చెప్పి హాస్పిటల్ డ్రామాలు ఆడే డ్రామా ఆర్టిస్ట్ బండి సంజయ్ అని కరీంనగర్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. కరీంనగర్ రూరల్ మండలం గోపాల్ పూర్, ఎలబోతారం గ్రామల్లో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. డప్పు చప్పుళ్లు, ఒగ్గు కళాకారుల నృత్యాల మధ్య గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల మాట్లాడుతూ..ప్రజలకు సేవ చేయమని ఎంపీగా గెలిపిస్తే నాలుగున్నరేళ్లు పత్తా లేకుండా పోయి..అక్రమంగా సంపాదించిన డబ్బు సంచులతో ఓట్లు కొనుగోలు చేసేందుకు వస్తున్నాడని ఆరోపించారు. ఎంపీగా టికెట్ ఇవ్వమని చెప్తే ఎమ్మెల్యేగా పోటీ చేసి ఒక్క ఓటుకు ఇరవై వేలు సెల్ ఫోన్ ఇస్తానని వస్తున్నాడని ..ఆయన ఇచ్చే డబ్బులు తీసుకొని కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. నాలుగున్నరేండ్లుగా ఎంపీగా సంజయ్ ఏం అభివృద్ధి చేశాడో గ్రామాల్లో మహిళలు నిలదీయాలని పిలుపునిచ్చారు. యాభై ఏళ్ల దరిద్రానికి కారణం ఈ బీజేపీ కాంగ్రెస్ లేనని..యాభై ఏళ్ల దరిద్రం కోరుకుందామా.. పదేళ్ల కేసీఆర్ అభివృద్ధి కోరుకుందామా ఆలోచించుకోవాలన్నారు. పచ్చని తెలంగాణ పై ఆంధ్రోళ్ల కన్ను పడిందని, మరోసారి తెలంగాణపై ఆధిపత్యం కోసం కుట్రలు పన్నుతున్నారని పేర్కొన్నారు. కేసీఆర్ చేతుల్లోనే తెలంగాణ సుభిక్షంగా ఉంటుందన్నారు.

## వేలు పట్టుకొని వచ్చి వేళ్లూనుకొని..

**హైదరాబాద్, నవంబర్ :** వారంతా వారసత్వ బలంతో రాజకీయాల్లోకి వచ్చినవారే. రాజకీయాలనే వృత్తిగా చేసుకుని, సుదీర్ఘకాలంగా తమదైన శైలిలో ముందుకు వెళ్తున్నారు. ఇలా ఒకరు కాదు ఇద్దరు కాదు పదుల సంఖ్యలో నేతలు రాజకీయ వారసత్వాన్ని కొనసాగిస్తున్నారు. గెలుపోటములతో నిమిత్తం లేకుండా క్రియాశీలకంగా ఉంటూ దశాబ్దాలుగా సత్తా చాటుతున్నారు. ఇదే సమయంలో వారసత్వాన్ని కొనసాగిస్తూ ప్రతిసారీ కొత్తతరం రాజకీయాల్లోకి వస్తోంది. ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికల్లోనూ పాత, కొత్త తరం నేతలు బరిలో దిగారు. భారాసలో కీలక నేతలుగా వ్యవహ రిస్తూ, తమ రాజకీయ వారసత్వాన్ని కొనసాగిస్తున్న వారిలో మంత్రులు కె.టి.రామారావు, సబితా ఇంద్రారెడ్డి, పువ్వాడ అజయ్, మాజీ మంత్రి సునీతా లక్ష్మారెడ్డి, చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, ఎమ్మెల్యే చి÷-టటెం రామ్మోహన్‌రెడ్డి తదితరులు ఉన్నారు. కాంగ్రెస్‌లో సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క, మాజీ డిప్యూటీ సీఎం దామోదర రాజనర్సింహా, మాజీ మంత్రులు డి.శ్రీధర్‌బాబు, జి.వినోద్, మాజీ ఎంపీ జి.వివేక్ ఉండగా.... భాజపాలో మాజీ మంత్రి మర్రి శశిధర్‌రెడ్డి, ఎంపీ ధర్మ పురి అర్వింద్ తదితరులున్నారు. ఎంఐఎం నేతలు అసదుద్దీన్ ఒవైసీ సోదరులు, మాజీ ఎమ్మెల్యే జలగం వెంకట్రావు సైతం తమ రాజకీయ వారసత్వాన్ని కొనసాగిస్తున్నారు. భాజపా నుంచి మాజీ ఎమ్మెల్యే దివంగత పాల్వాయి పురుషోత్తంరావు కుమారుడు హరీష్, మాజీ ఎమ్మెల్యే భిక్షపతి యాదవ్ కుమారుడు రవికుమార్ యాదవ్ పోటీ చేస్తున్నారు.

# కాంగ్రెస్, బిజెపిలు తోడు దొంగలు

- కాంగ్రెస్ మేకపోతు గాంభీర్యం.. బిజెపి ఓటు బ్యాంకే లేదు : మంత్రి హరీశ్‌రావు



**మెదక్, నవంబర్20 :** కాంగ్రెస్, బీజేపీలు రెండూ తోడు దొంగలని మంత్రి హరీశ్ రావు విమర్శించారు. ప్రజలను ఓట్లడిగే హక్కు వారికి లేదన్నారు. బీజేపీ ప్రజలకు ఏమన్నా ఇచ్చిందంటే అది జీఎస్టీనేనని చెప్పారు. ఈ నెల 26న సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభను దుబ్బాకలో జరుగునున్నది. ఈనేపథ్యంలో సభా ఏర్పాట్లను మంత్రి హరీశ్ రావు పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. బీజేపీ నాయకులు మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తున్నారన్నారు. సొంత పార్టీ నాయకులకే బీజేపీపై నమ్మకం లేదని, మరి ప్రజలకెలా విశ్వాసముంటుందని ప్రశ్నించారు. వారు చెప్పే మాటలన్నీ నీటిమీద రాతలేనని విమర్శించారు. బీజేపీ మ్యానిఫెస్టో ఒక అబద్ధమని విమర్శించారు. గత ఎన్నికల్లో బీజేపీ గెలిచింది ఒక్క సీటేనని, ఈసారి డకౌటో లేదా ఒకటి రెండుకు సీట్లు గెలిచేది లేదన్నారు. అలాంటి పార్టీ రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఎలా ఏర్పాటుచేస్తుందని సందేహం వ్యక్తంచేశారు. ప్రజల ఆకాంక్షలను ఏవిధంగా నెరవేస్తుందని ప్రశ్నించారు. ప్రజలను మభ్యపెట్టేలా, మోసం చేసేలా ఆ పార్టీ నాయకులు మాట్లాడుతున్నారని చెప్పారు. ప్రజలకు కూడా ఒక స్పష్టత వచ్చిందని, అభివృద్ధి కావాలంటే కేసీఆర్ రావాలన్నారు. 24 గంటల కరెంటు కావాలన్నా, కాళేశ్వరం నీళ్లు రావాలన్నా కేసీఆర్ రావాలంటున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రజలకు బీజేపీ ఏమన్నా ఇచ్చిందంటే అది జీఎస్టీనేని విమర్శించారు. చేనేత కార్మికులపై జీఎస్టీ వేసిందని, గ్యాస్ సిలిండర్ ధరలు పెంచిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. పేద ప్రజలకు అన్యాయం చేసే పార్టీ బీజేపీ అని ఆగ్రహం వ్యక్తంచేశారు. హ్యాండ్లూం బోర్డును రద్దుచేసిందెవరు, బీడీ కార్మికులు, నేతన్నల నడ్డి విరిచిందెవరని ప్రశ్నించారు. బీడీ కట్టలపై జీఎస్టీ వేసి కార్మికుల పొట్టమీద కొట్టిందన్నారు.కాంగ్రెస్, బీజేపీలు బీడీ కార్మికులకు అన్యాయం చేశాయని వెల్లడించారు. బీడీ కట్టలపై పుర్రెగుర్తు పెట్టిన కాంగ్రెస్ పార్టీకి, జీఎస్టీ వేసిన బీజేపీకి బీడీ కార్మికులను ఓట్లడిగే నైతిక హక్కులేదన్నారు. రెండు పార్టీలు బీడీ కార్మికులకు తీవ్రమైన అన్యాయం చేశాయని పేర్కొన్నారు. కానీ నెలనెలా రూ.2 వేల పెన్షన్ ఇచ్చి సీఎం కేసీఆర్ వారిని కడుపులో పెట్టుకుని చూసుకుంటున్నారని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తే బీడీ కార్మికుల పెన్షన్ రూ.5 వేలకుపెంచుకోబోతున్నామన్నారు. సీఎం కేసీఆర్ రాష్ట్రంలో అనేక అభివృద్ధి పనులు చేశారని తెలిపారు.

## సరైన నాయకుడిని ఎన్నికుంటేనే రాష్ట్ర అభివృద్ధి

- 55 ఏళ్లు పాలించిన కాంగ్రెస్ ఏం చేసింది
- ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్

**కరీంనగర్, నవంబర్20:** మానకొండూర్: దేశానికి స్వాతంత్ర్య వచ్చి 75 ఏండ్లు పూర్తయిన రావాల్సినంత ప్రజాస్వామ్య పరిణతి రాలేదని సీఎం కేసీఆర్ అన్నారు. ప్రజాస్వామ్య పరిణతి వచ్చినప్పుడే ప్రజలకు మేలు జరుగుతదని చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం మానకొండూర్‌లో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ ప్రసంగించారు. ఎన్నికలు వచ్చినప్పుడు ప్రజలు ఆగమాగం కావద్దని అన్నారు. ఓటేసుడుతోటే దుకాణం ఒడిసిపోదని, అక్కడే కథ మొదలైతదని చెప్పారు. మీరు గెలిపించిన ఎమ్మెల్యే వెనుక ఉన్న పార్టీ అధికారంలోకి వస్తదని చెప్పారు. కాబట్టి బాగా ఆలోచించి ఆచీతూచీ ఓటేయాలని సూచించారు. 'దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏండ్లు పూర్తయినా రావాల్సినంత ప్రజాస్వామ్య పరిణతి రాలేదు. ప్రజాస్వామ్య పరిణతి వచ్చినప్పుడే ప్రజలకు మేలు జరుగుతది. విచక్షణతోటి బాగా ఆలోచించి మంచి అభ్యర్థికి, మంచి పార్టీకి ఓటెయ్యాలి. మాయ మాటలు నమ్మి ఆషామాషీగా ఓటు వేయొద్దు. అమెరికా లాంటి దేశాల్లో ఇట్ల సభలు పెట్టి ఓట్లడుగరు. టీవీలల్లనే ప్రచారం చేస్తరు. మన దేశంల కూడా ఆ రోజులు రావాలె. ఏ పార్టీకి ఓటేస్తే మంచి జరుగుతది.. ఏ పార్టీకి ఓటేస్తే చెడు జరుగుతది..? అనేది ప్రతి ఒక్కరూ ఆలోచించి ఓటు వేయగలగాలె. ప్రజలకు ఉన్న ఒకే ఆయుధం ఓటు. ఆ ఓటును సక్రమంగా వినియోగించుకోవాలె' అని సీఎం చెప్పారు. 'పార్టీల చరిత్ర, నడవడిక చూసి ఓటు వేయాలె. బీఆర్ఎస్ పార్టీ చరిత్ర ఏందో మీకు తెలుసు. బీఆర్ఎస్ పార్టీ పుట్టిందే తెలంగాణ ప్రజల కోసం. తెలంగాణ అభివృద్ధి కోసం. తెలంగాణ ఏర్పాటైనంక బీఆర్ఎస్ పార్టీ ఎంత బాగా అభివృద్ధి చేసిందో మీరందరూ చూస్తున్నరు. మరె 50 ఏండ్లు పాలించిన కాంగ్రెస్ పార్టీ ఏం చేసింది..? అడుగడుగునా తెలంగాణను మోసం చేసింది. కాంగ్రెస్ పాలనలో ఎక్కడ చూసిన కరువు కాటకాలే ఉండె. పత్తికాయలు పగిలినట్లు రైతులు గుండెలు పగిలి చనిపోయింద్రు. అదీ కాంగ్రెస్ పరిపాలన' అని సీఎం ఎద్దేవా చేశారు.కాంగ్రెస్ పరిపాలనలో పత్తికాయలు పగిలినట్లు రైతుల గుండెలు పగిలి ఆత్మహత్య చేసుకున్నారని ముఖ్యమంత్రి కేసీఆర్ తెలిపారు. మానకొండూరు నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ పాల్గొని రసమయి బాలకిషన్‌కు మద్దతుగా ప్రసంగించారు. బీఆర్ఎస్ పుట్టిందే తెలంగాణ ప్రజలు, హక్కుల కోసం. ఈ రాష్ట్రాన్ని 50 ఏండ్లు పాలించింది కాంగ్రెస్ పార్టీ. ఇల్లంతకుంటతో పాటు పలు మండలాల్లో పత్తి కాయ పగిలినట్లు మావోళ్లు గుండెలు పగిలిపోయి చనిపోయారని బాలకిషన్ గుర్తు చేశారు. పత్తికాయలు పగిలినట్టు రైతుల గుండెలు పగిలి ఆత్మహత్య చేసుకున్నది అప్పులపాలైంది కాంగ్రెస్ రాజ్యంలో అని కేసీఆర్ తెలిపారు. ఇందిరమ్మ రాజ్యం తెస్తామని అంటున్నారు. అన్నమే లేకుండే.. తిన్నోడు తిన్నడు తిననోడు తినలేదు. ఇందరిమ్మ రాజ్యం బాగుంటే ఎన్టీ రామరావు పార్టీ ఎందుకు పెట్టాల్సి వచ్చింది. ఇందిరామ్మ రాజ్యం బాగుంటే.. ఎన్టీ రామారావు 2 రూపాయాలకే కిలో బియ్యం ఎందుకు పెట్టాల్సి వచ్చింది. ఇవన్నీ ఆలోచించాలి. ఆ బియ్యం పెట్టిన తర్వాత పేదల కడుపు నిండింది. అప్పటిదాకా సగం తిని సగం పడుకున్న వాళ్లు ఉండ్రి. ఇది నిజం కదా..? ఇందిరమ్మ రాజ్యం సక్కగా ఉంటే హైదరాబాద్, బొంబై, భీవండి ఎందుకు వలసపోయారు. కూలినాలీ చేసుకునే గతి ఎందుకు పట్టింది. ఇందిరమ్మ రాజ్యం అంటే ఎమర్జెన్సీ. అందర్నీ పట్టుకుపోయి జైళ్లో వేసుడు. ప్రభుత్వాలు కూలగొట్టుడు. అది ఇందిరమ్మ రాజ్యం అంటే. ఉన్నోడు ఉండే లేనోడు లేకనే ఉండే. మళ్లా ఆ రాజ్యం తెస్తమని మాట్లాడుతున్నారు ఎవర్ని గోల్ చేయడానికి. ఉన్న తెలంగాణను ఊడగొట్టింది ఇదే కాంగ్రెస్ పార్టీ కదా..? 58 ఏండ్లు కొట్లాడి బయటపడ్డాం. ఎంతో గోస పోసుకున్నారు. ఇల్లంతకుంటలో నా క్లాస్‌మేట్స్, స్నేహితులు ఉండే, సిద్దిపేటలో చదివినోళ్లు. పెళ్లిళ్లకు కూడా వచ్చాను. ఎక్కడ చూసినా దుబ్బలే ఉండే. ఏం లేకుండే, మన్ను కూడా లేకుండే, బతక లేకుండా ఉండే. వానాకాలం పంట పండితే పండినట్టు. చివరకు గడ్డి లేక పశువులను అమ్ముకున్న దయనీయ పరిస్థితి అని కేసీఆర్ పేర్కొన్నారు.

## ఇరవై ఏండ్ల కింద ఎట్లుంది, ఇప్పుడెట్లుంది : బోయినపల్లి వినోద్



**కరీంనగర్, నవంబర్20 :** ఇరవై ఏండ్ల కింద తెలంగాణ ఎట్లా ఉండేది, ఇప్పుడు ఎలా ఉందో ప్రజలు ఆలోచన చేయాలని ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. సోమవారం మానకొండూరు నియోజకవర్గంలో నిర్వహించిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రం సాధించాక ముఖ్యంగా నీరు, కరెంట్ వంటి సమస్యలను సీఎం కేసీఆర్ ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ దేశంలోనే తెలంగాణను ఎంతో అభివృద్ధి చేశారన్నారు. తెలంగాణ తెస్తామని మాట తెచ్చినం. ఇరవై నాలుగు గంటలు కరెంట్ ఇస్తామని చెప్పి ఇచ్చినం. కోటి ఎకరాలకు సాగు నీరందించి కేసీఆర్ చరిత్ర సృష్టించారన్నారు. రాష్ట్రాన్ని ఇంకా మరింత అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది. అందుకు వచ్చే ఎన్నికల్లో మానకొండూరులో రసమయి బాలకిషన్‌ను, రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీని మరోసారి ఆశీర్వదించాలన్నారు.

## ఖమ్మంలో పదికి పది కాంగ్రెస్ గెలవడం ఖాయం

### సిఎం అభ్యర్థిపై అధిష్ఠానం నిర్ణయం తీసుకుంటుంది



**ఖమ్మం, నవంబర్20 :** ఎన్ని అడ్డంకులు వచ్చినా.. ఎవరు అడ్డు పడ్డా పదికి పది కాంగ్రెస్ గెలుస్తుందని మాజీ ఎంపీ రేణుకా చౌదరి ధీమా వ్యక్తం చేశారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. "సీఎం పదవిని చాలా మంది ఆశిస్తారు... గెలిచి వచ్చిన వారి హక్కు ... హై కామాండ్ నిర్ణయం. కర్ణాటకలో డీకే శివరాం సీఎం అనుకున్నారు.... కానీ సిద్ద రామయ్య సీఎం అయ్యారు. ప్రభుత్వం ఏర్పాటు అయ్యేంత సీట్లు కాంగ్రెస్‌కు వస్తాయి" అని స్పష్టం చేశారు. ఆరు గ్యారంటీలు ప్రజల్లోకి వెళ్లాయన్నారు. ఉద్యోగ నోటిఫికేషన్‌లతో నిరుద్యోగులను కేసీఆర్ మోసం చేశారన్నారు. 18 ఏళ్ళ యువతీ యువకులకు ఓటు హక్కు కల్పించింది రాజీవ్ గాంధీ అని అన్నారు. బీఆర్ఎస కొత్త సినిమాను ప్రజలు నమ్మరని.. ఈ ఎన్నికలలో బీఆర్ఎస్‌కు ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు. "నన్ను ఆంధ్రాకు ఆహ్వానించారు... సంతోషం అనిపించింది" అని అన్నారు. ఓట్లకు డబ్బులు పంచి గెలుద్దాం అనుకునే వారికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రాబోతుందని తెలిపారు. అసమర్ధ ప్రభుత్వాలు... ప్రజలను హింసించారని... మైనారిటీలు కాంగ్రెస్ వెంట ఉన్నారని మాజీ ఎంపీ అన్నారు. ఎంఐఎంకి మైనారిటీలు దూరం అయ్యారని.. మహ్మద్ అజారుద్దీన్ ప్రచారంలో పాల్గొంటున్నారని తెలిపారు. కేంద్ర మంత్రిగా ఉన్న సమయంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టానని తెలిపారు. కడుతుండంగానే డబుల్ బెడ్ రూం ఇళ్ళు కూలిపోతున్నాయని మండిపడ్డారు. లక్షలాది మంది ప్రజలకు ఇందిరమ్మ ఇళ్ళు కట్టించామని గుర్తుచేశారు. మహారాష్ట్ర పోయి సీఎం కేసీఆర్ రైతు బంధు అంటే నవ్వు వస్తుందన్నారు. రైతుల చేతులకు బేడీలు వేసిన చరిత్ర టీఆర్ఎస్ ది అని విమర్శించారు. భవిష్యత్తు ఉం డాలంటే కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు. కేటీఆం ఐటీ కింగ్ అంటా... వాస్తవాలను మరిచిపోవద్దన్నారు. ఓటు సామాన్యుడికి బ్రహ్మాస్త్రమన్నారు. సంభాని, ఎడవల్లి కృష్ణ పార్టీ మారటం బాధ కలిగించిందన్నారు. కమ్యూనిస్టులతో పొత్తులపై భట్టి విక్రమార్క చర్చలు జరిపారని.. భవిష్యత్తులో మళ్ళీ కాంగ్రెస్ గూటికి చేరుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. చంద్రబాబు నాయుడు అరెస్టు చేయడం బాధాకరమన్నారు. టీడీపీ పోటీ చేయక పోవడం... మద్దతు ప్రకటించటం... సీపీఐ కూడా మద్దతు ప్రకటించటం సంతోషమని రేణకా చౌదరి పేర్కొన్నారు.

## అధికారంలోకి రాగానే కేసీఆర్ సర్కార్ అవినీతిపై రిటైర్డ్ జడ్జితో విచారణ

### కిషన్‌రెడ్డి

**హైదరాబాద్,నవంబర్20 :** అధికారంలోకి రాగానే కేసీఆర్ సర్కార్ అవినీతిపై రిటైర్డ్ జడ్జితో విచారణ జరిపిస్తామని తెలంగాణ బీజేపీ అధ్యక్షులు కిషన్ రెడ్డి అన్నారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ రానున్న వారం రోజుల్లో ప్రధాని మోదీ ఆరు సభల్లో పాల్గొంటారని తెలిపారు. కాంగ్రెస్‌కు అధికారం ఇస్తే తెలంగాణ ప్రజల చేతిలోకి చిప్ప వస్తుందని అన్నారు. కేసీఆర్ కుటుంబ సభ్యులు, మంత్రులు, ఎమ్మెల్యేలు చేసిన అవినీతికి మూల్యం తప్పదని హెచ్చరించారు. జీహెచ్‌ఎంసీ, ఉప ఎన్నికల్లో డిపాజిట్ రాని కాంగ్రెస్‌కు బీజేపీని విమర్శించే హక్కు లేదన్నారు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే అన్ని రకాల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. ఫీజులపై నియంత్రణ తీసుకొస్తామని... విద్య, వైద్య రంగాన్ని తీర్చి దిద్దుతామన్నారు. కాంగ్రెస్ అంటేనే ప్రజల నెత్తిమీద భస్మాసుర హస్తమంటూ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం మేధావులు, కవులు, కళాకారులు అలోచన చేయాలన్నారు. రైతులు సహా.. అన్ని వర్గాల నుంచి బీజేపీ మ్యానిఫెస్టోకు మంచి స్పందన వస్తోందని తెలిపారు. బీసీ, ఎస్సీలు బీజేపీ వెంట పూర్తిస్థాయిలో నడవబోతున్నారన్నారు. రైతుబంధును కొనసాగిస్తామని.. వరి పంటకు రూ.3,100 కనీస మద్దతు ధర ఇస్తామన్నారు. బడుగు బలహీన వర్గాలకు ఏడాదికి నాలుగు గ్యాస్ సిలిండర్ల కంటే ఎక్కువ అవసరం ఉండదని తెలిపారు. అధికారంలోకి రాగానే పేదలకు ఇళ్ళ పట్టాలు ఇస్తామని.. దేశవాళీ ఆవులను రైతులకు ఇస్తామన్నారు. నాలుగు శాతం మతపరమైన రిజర్వేషన్లను ఎత్తేసి హైకోర్టు తీర్పును అమలు చేస్తామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీవి ఆచరణ సాధ్యం కాని హామీలన్నారు. కర్ణాటకలో ఐదు గ్యారంటీలకే దిక్కు లేదు. ఆరు గ్యారంటీలకు దిక్కు ఉంటుందా అంటూ కిషన్‌రెడ్డి వ్యాఖ్యలు చేశారు.

## బరిలో 221 మంది మహిళలు

**హైదరాబాద్, నవంబర్ :** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో 221 మంది మహిళలు పోటీ లో నిలిచారు. వీరిలో భారాస, కాంగ్రెస్, భాజపా-జనసేన, సీపీఎంలు కలిపి 36 మందికి టికెట్లు చ్చాయి. బీఎస్పీ తరపున మరో 9 మంది బరిలో ఉన్నారు. మిగతా వారంతా స్వతంత్రులే. చట్టసభ ల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించాలని గొంతెత్తిన ప్రధాన పార్టీల్లో.. ఒక్కటి కూడా కనీసం అందులో సగం సీట్లనైనా మహిళలకు కేటాయించలేదు. అత్యధికంగా భాజపా 13 మంది మహిళలకు సీట్లిచ్చింది. ఆ పార్టీతో పొత్తు ఉన్న జనసేన ఒక స్థానంలో మహిళను నిలిపింది. కాంగ్రె స్ పార్టీ 12 మందికి, అధికార భారాస 8 మందికి సీట్లిచ్చింది. ఈ ఎన్నికల్లో మొత్తం అభ్యర్థులు 2,29 0 మంది కాగా.. వారిలో 2,068 మంది పురుషులు, ఒక ట్రాన్స్‌జెండర్ ఉన్నారు. స్వతంత్ర అభ్యర్థులుగా ఉన్న మహిళల్లో ఎక్కువ మంది ప్రధాన పార్టీల అభ్యర్థులకు అనుయాయులే. ఎన్నికల్లో పోలింగ్ ఏజెంట్లు, ఓట్ల లెక్కింపు ఏజెంట్లు, వాహనాల వినియోగం తదితర అవసరాల కోసమే ప్రధా న అభ్యర్థులు.. మహిళలను స్వతంత్ర అభ్యర్థులుగా పోటీలో నిలుపుతున్నాయి. 2018 ఎన్నికల్లో 140 మంది మహిళలు పోటీ చేశారు. ఆ ఎన్నికలతో పోలిస్తే ఈ దఫా సుమారు 81 మంది అధికంగా పోటీ చేస్తున్నారు. అప్పట్లో ప్రధాన పార్టీలు 30 మంది మహిళా అభ్యర్థులకు టికెట్లు ఇచ్చాయి.

## పురుగుమందులతో తగ్గుతున్న వీర్యకణాలు

**న్యూఢిల్లీ,నవంబర్ 20:** పురుగు మందుల ప్రభావంతో మగవారిలో వీర్య కణాల సంఖ్య తగ్గిపోతోందని ఎన్విరాన్‌మెంటల్ హెల్త్ పర్‌స్పెక్టివ్స్ జర్నల్‌లో ప్రచురితమైన తాజా అధ్యయనం వెల్లడించింది. గత 50 ఏండ్లలో ప్రపంచవ్యాప్తంగా ఒక మిల్లీలీటర్ వీర్యంలో ఉండే కణాల సంఖ్య 50 శాతం తగ్గిపోయిందని పరిశోధకులు మెలిస్సా పెర్రీ వెల్లడించారు. ఇండ్లు, ఉద్యానవనాలు, ఆహారం మీద చల్లే ఆర్గానో ఫాస్ఫేట్స్, ఎన్-మిథైల్ కార్బమేట్స్ వల్ల ఈ పరిస్థితి తలెత్తిందని ఆమె తెలిపారు.ఈ పురుగు మందులు సంతానోత్పత్తిపై ప్రభావం చూపిస్తాయని డాక్టర్ అలెగ్జాండర్ పాస్టుస్‌జాక్ తెలిపారు. వ్యవసాయ రంగంలో పనిచేసే వారు ఈ పురుగు మందుల ప్రభావానికి ఎక్కువగా గురవుతారని వెల్లడించారు.

## కేటీఆర్ సీఎం అయితే.. హరీష్ ఔట్

(మొదటిపేజీ తరువాయి)

హనుమాన్ చాలీసా చదివించు అని ఆయన సవాల్ విసిరారు. మున్నూరు కాపులను మోసం చేసిన వ్యక్తి జోగు రామన్న అని బండి సంజయ్ ఆరోపించారు. బీసీలంతా బీజేపీవైపు చూస్తున్నారని, బీజేపీ అధికారంలోకి వస్తే రామరాజ్యం స్థాపిస్తామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హామీ ఇచ్చినట్లుగా సాత్నాల ప్రాజెక్ట్‌పై చెక్ డ్యామ్‌లను నిర్మించడంలో కూడా విఫలమైందన్నారు. పోరాడే వాళ్లకు ఓట్లేసి గెలిపించకపోతే భవిష్యత్తులో ఏ పార్టీ కూడా పేదల పక్షాన కొట్లాడే అవకాశమే లేదన్నారు. కులాల పేరుతో రాజకీయం చేసి ఓట్లు దండుకుని ఆ కులాలను మోసం చేసిన చరిత్ర కేసీఆర్ దేనన్నారు. తెలంగాణలోని బీసీలన్నీ బీజేపీకే ఓటేయబోతున్నారు. బీజేపీ అధికారంలోకి వస్తే బీసీ వ్యక్తే సీఎం కాబోతున్నారు. ఈ విషయం ఓటు చేసే సమయంలో ప్రతీ ఒక్కరూ గుర్తు పెట్టుకోవాలన్నారు. తాము 36 మంది బీసీలకు ఎమ్మెల్యే టికెట్లు ఇచ్చామన్నారు. కాంగ్రెస్‌వాళ్లు 6 గ్యారంటీలు కాదు.. తమ ఎమ్మెల్యేలు పార్టీ మారరు అనే గ్యారంటీ ఇవ్వాలి అని డిమాండ్ చేశారు. బుల్డోజర్ ప్రభుత్వం రావాలా.. బాంచన్ దొర అనే కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల ప్రభుత్వం రావాలో ఆలోచించాలన్నారు.

## ప్రచారంలో రవిశంకర్‌కు చెప్పుచూయించిన వ్యక్తి

### కాంగ్రెస్ నాయకులతో నాకు ప్రాణహాని : రవిశంకర్



**కరీంనగర్ : నవంబర్20 :** బోయినపల్లిలో చొప్పదండి ఎమ్మెల్యే అభ్యర్థి రవి శంకర్‌కిఓ వ్యక్తి చెప్పు చూపించాడు. అయితే బీఆర్ఎస్ శ్రేణులు సదరు వ్యక్తిని అడ్డుకున్నారు. ఈ సందర్భంగా రవిశంకర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్‌తో నాకు ప్రాణహాని ఉందన్నారు. కాంగ్రెస్ గూండాల నుంచి రక్షణ కల్పించాలన్నారు. పోలీసుల తీరు చాలా బాధాకరమని పేర్కొన్నారు. తనకు రక్షణ కల్పించాల్సిన పోలీసులు వీడియోలు తీస్తున్నారని రవి శంకర్ పేర్కొన్నారు. నీలోజిపల్లి గ్రామంలో తనపై దాడికి ప్రయత్నిస్తే బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కాపాడారన్నారు. ఎన్నికల కమిషన్ ఏం చేస్తుందని ప్రశ్నించారు. ప్రశాంతంగా ఉన్న చొప్పదండిని గుండాల చేతుల్లోకి తీసుకెళ్తున్నారని రవి శంకర్ పేర్కొన్నారు.

## ముఖ్యమంత్రి రెండు చోట్ల పోటీ చేయడం విడ్డూరం : హనుమంతరావు



**ఖమ్మం,నవంబర్20 :** కేసీఆర్ పది సంవత్సరాలుగా ముఖ్యమంత్రిగా ఉండి రెండు చోట్ల ఎందుకు పోటీ చేస్తున్నాడని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత వి. హనుమంతరావు ప్రశ్నించారు. తిరుమలాయపాలెం మండలం ఎలువారిగూడెం పాలేరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీనివాస్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా వీహెచ్ మాట్లాడుతూ.. కేసీఆర్ తెలంగాణని బ్రాందీ షాపుల్లో నంబర్ వన్ చేశాడన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం పార్లమెంట్‌లో కొట్లాడింది తామని.. తెలంగాణ ఇచ్చింది సోనియా గాంధీ అని పేర్కొన్నారు. తెలంగాణ వస్తే దళితుణ్ణి ముఖ్యమంత్రి చేస్తానంటే నమ్మారన్నారు. ఆనాడు సోనియాగాంధీని పొగిడిన కేసీఆర్ ఈనాడు ఆమెను తిడుతున్నాడని వీహెచ్ అన్నారు. రాహుల్ గాంధీ తిరుగుతుంటే ఎందుకు వస్తున్నాడని అడుగుతున్నారని.. మీరెందుకు మహారాష్ట్ర పోయారని ప్రశ్నించారు. అన్నం పెట్టే రైతన్నకు ఖమ్మంలో కేసీఆర్ సంకెళ్లు వేయించాడన్నారు. అందుకే కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలన్నారు. మీరందరూ హస్తం గుర్తుపై ఓటేసి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని వీహెచ్ అన్నారు.

## కెసిఆర్ చెబుతున్నవన్నీ అబద్ధాలే : మునియప్ప



**హైదరాబాద్,నవంబర్20 :** తమ రాష్ట్రంలో ఐదు గ్యారంటీలు ఇస్తున్నామని.. అయితే తాము ఇవ్వడం లేదని తెలంగాణ సీఎం కేసీఆర్ చెబుతున్నవన్నీ అబద్ధాలేనని కర్ణాటక మంత్రి మునియప్ప తెలిపారు. నేడు ఆయన గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. దేశంలో మొదటిసారి గృహ లక్ష్మి పథకాన్ని కర్ణాటకలో ప్రవేశపెట్టామన్నారు. కేసీఆర్ పది సంవత్సరాలు అధికారంలో ఉండి ఏం చేశారని ప్రశ్నించారు. ప్రధాని మోదీకి దళిత వర్గాలకి ఏమైనా మంచి చేయాలని ఉంటే ముందు ఆర్డినెన్స్ చేసి పార్లమెంట్‌కి తీసుకురావాలన్నారు. అక్కడ కాంగ్రెస్ సపోర్ట్ చేస్తుందని మునియప్ప తెలిపారు. కాంగ్రెస్ పార్టీ చెప్పేవి చేస్తుందన్నారు. కర్ణాటకలో చెప్పింది వంద రోజులోనే అమలు చేశామని మునియప్ప తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేస్తోందన్నారు. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ని ఆదరించాలన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రాజశేఖర్ ఉన్నపుడు అభివృద్ధి ఎట్లా జరిగిందో మీకు తెలుసని పేర్కొన్నారు. కేసీఆర్ పాలన అంతా అవినీతిమయమని మునియప్ప విమర్శిచారు.

## కెసిఆర్ మళ్లీ సిఎం అయితే అంతే సంగతులు : బండి సంజయ్



**కరీంనగర్,నవంబర్20 :** సీఎం కేసీఆర్, మంత్రి గంగుల కమలాకర్‌పై బీజేపీ నేత బండి సంజయ్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. "వాళ్లది కబ్జాల ఆరాటం....నాది పేదల పోరాటం. ఎటువైపు ఉంటారో మీరే తేల్చుకోండి" అని అన్నారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. అబద్దాలు, మోసాలు, భూకబ్జాల్లో గంగుల కమలాకర్ నెంబర్ వన్ అని ఆరోపించారు. బియ్యం టెండర్లలో గంగుల రూ.1300 కోట్ల గోల్ మాల్ చేశారని ఆరోపించారు. కేసీఆర్ ఇంట్లో ఐదుగురికి పదవులున్నయ్ అని.. నిరుద్యోగులు ఏం పాపం చేశారని ప్రశ్నించారు. ఇంటికో ఉద్యోగం ఏమైందని నిలదీశారు. ఫస్ట్‌కు జీతాలే ఇవ్వలేని కేసీఆర్‌కు మళ్లీ అధికారమిస్తే అంతే సంగతులు అని బండి సంజయ్ వ్యాఖ్యలు చేశారు.

## ఆటో డ్రైవర్లను ఆదుకుంటాం

### ఫిట్‌నెస్ ఛార్జీలు, సర్టిఫికెట్ జారీలను మాఫీ చేస్తా

### మానకొండూరు సభలో సిఎం కెసిఆర్ హామీ



**కరీంగనర్,నవంబర్20 :** తెలంగాణలోని ఆటో డ్రైవర్లకు తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు శుభవార్త చెప్పారు. వచ్చే ఎన్నికల్లో మరోసారి బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆటోలకు సంబంధించిన ఫిట్‌నెస్ ఛార్జీలు, సర్టిఫికెట్ జారీలను మాఫీ చేయనున్నట్లు ప్రకటించారు. కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గంలో జరిగిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'ఎవరినీ వదలకుండా ప్రతి ఒక్కరికీ సహాయం చేశాం. ట్రాఫిక్ పోలీసులు పొద్దాక పొగలో ఉంటరు కాబట్టి శ్వాసకోశ సమస్యలు ఎదుర్కొంటరు. భారతదేశంలో ఎక్కడా లేనివిధంగా ఒక్క తెలంగాణలోనే 30శాతం అలవెన్స్ వారి వేతనంలో ఇస్తున్నాం. భారతదేశంలో హోంగార్డులకు అత్యధిక వేతనం ఇచ్చే రాష్ట్రం తెలంగాణనే. ఎక్కడ కూడా ఇంత ఇవ్వరు' అన్నారు. ఆటోరిక్షా పోరగాళ్లు ఉన్నరు. వాళ్లకు నేను ఇవాళ శుభవార్త చెబుతున్నాను. వారికి ఆదాయం వచ్చే తక్కువ. నరేంద్ర మోదీ విపరీతంగా డీజిల్ ధర పెంచేటట్టు చేసిండు. దేశవ్యాప్తంగా ఆటో రిక్షా కార్మికుల దగ్గర ముక్కుపిండి పన్ను వసూలు చేస్తరు. బీఆర్ఎస్ ప్రభుత్వం రాంగనే పన్ను రద్దు చేసిన. రూపాయి పన్ను లేదు. ఇప్పుడు వాళ్లకు ఏం బాధ ఉన్నదంటే. సంవత్సరానికి కోసారి ఫిట్‌నెస్ చేయించుకోవాలి. ఆ ఫిట్‌నెస్‌కు వెళితే రూ.700 ఛార్జి చేస్తరు. సర్టిఫికెట్ ఇచ్చేందుకు రూ.500 ఛార్జీ వేస్తున్నరు. మొత్తం కలిపి రూ.1200 అవుతుంది. ఈ సారి బీఆర్ఎస్ గవర్నమెంట్ వస్తే ఫిట్‌నెస్ పన్నును రద్దు చేస్తమని ప్రకటిస్తున్నా. కరీంనగర్‌కు నాకు ఏదో శ్రుతి ఉన్నది. కరీంనగర్ భీముడు కమలాకర్ మొన్న అన్నడు. మీకు కరీంనగర్‌కు ఏదో లింక్ ఉన్నది సార్ అన్నడు. లింక్ అయితే ఉన్నదనుకో ఇక్కడి నుంచే పెళ్లి చేసుకున్న. కరీంనగర్ పిల్లనే పెళ్లి చేసుకున్న. నేను కరీంనగర్ ఎప్పుడు వచ్చినా ఏదో స్కీమ్ ప్రకటిస్తున్నా. తెలంగాణ రాష్ట్రంలోని ఆటో కార్మికులకు ఫిట్‌నెస్ ఛార్జి, సర్టిఫికెట్ ఛార్జీలను రద్దు చేస్తాం. తక్కువ ఆదాయం ఉన్న ప్రజలకు అందరికీ అన్నీ చేసుకుంటూ పోతున్నాం' అని సీఎం కేసీఆర్ అన్నారు.

# రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతుంది

- కెసిఆర్ కుటుంబ పదవులు అనుభవిస్తుంది
- రాష్ట్రంలో అవినీతి పెరిగిపోయింది

కాళేశ్వరం ప్రాజెక్టులో కోట్ల రూపాయలు దుర్వినియోగం

- ఏడాదిలోనే మేడిగడ్డ వద్ద బ్రిడ్జి పొంగిపోయింది
- కేంద్ర మంత్రి నితీష్ గడ్కారీ విమర్శలు
- ఎల్లారెడ్డి సకలజనుల విజయ సంకల్ప సభలో పాల్గొన్న గడ్కరి



**హైదరాబాద్,నవంబర్20:** రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతుందని కెసిఆర్ కుటుంబ పదవులు అనుభవిస్తుందని కేంద్ర మంత్రి నితీష్ గడ్కరి ధ్వజమెత్తారు. రాష్ట్రంలో అవినీతి పెరిగిపోయిందని కేంద్ర మంత్రి నితీష్ గడ్కారీ విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో జాతీయ రహదారులను కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి చేసిందని కేంద్ర రోడ్డు రవాణా రహదారుల శాఖ మంత్రివర్యులు నితీష్ గడ్కారీ అన్నారు. సోమవారం ఎల్లారెడ్డి మండల కేంద్రంలో ఎల్లారెడ్డి బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి వడ్డేపల్లి సుభాష్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎల్లారెడ్డి చర్చి కాంపౌండ్ లో ఏర్పాటు చేసిన సకలజనుల విజయ సంకల్ప సభకు కేంద్ర మంత్రివర్యులు నితీష్ గడ్కరి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ. కాళేశ్వరం ప్రాజెక్టులో అనేక కోట్ల రూపాయలు దుర్వినియోగం చేశారని దుయ్యబట్టారు. నిర్మించిన ఏడాదిలోని మేడిగడ్డ వద్ద బ్రిడ్జి పొంగిపోయిందని ప్రజాధనం మట్టిపాలైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంతకుముందు తాను కేంద్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉన్నప్పుడు కాళేశ్వరం ప్రాజెక్ట్ అనుమతి ఇవ్వడం జరిగిందన్నారు. కానీ కాళేశ్వరం ను డిజైన్ కేసీఆర్ మాత్రమే డిజన్ చేశారని తప్పుడు డిజైన్ చేయడం వల్ల తప్పిదం వల్ల ప్రాజెక్టు కూలిపోవడం నాకు చాలా బాధాకరంగా ఉందని మండిపడ్డారు. రాష్ట్రంలో చదువుకున్న యువతకు నైపుణ్యమిస్తే ఉమ్మడి నిజామాబాద్ అభివృద్ధి చెందుతుంది కానీ దౌర్భాగ్యం పరిస్థితి వల్ల సీఎం కేసీఆర్ వల్లే ఎంతో మంది నిరుద్యోగులు మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. కేసీఆర్ తన కుటుంబం పై ఉన్న ధ్యాస తెలంగాణ నిరుద్యోగుపై లేదన్నారు. ఎల్లారెడ్డిలో బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి వడ్డేపల్లి సుభాష్ రెడ్డిని ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపించుకొని ఎల్లారెడ్డిని కేంద్ర ప్రభుత్వం నిధులతో అభివృద్ధి చేసుకోవాలన్నారు. మెదక్ ఎల్లారెడ్డి రుద్రూర్ వరకు 900 కోట్లతో రోడ్డు నిర్మాణం మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఉమ్మడి జిల్లాలో నిరుద్యోగులు అనేకమంది ఉన్నారని ఈ ప్రాంతంలో ఒక్క పరిశ్రమలు లేవన్నారు. తెలంగాణలో అధికారం వస్తే ఈ ప్రాంతంలో విత్తన ఉత్పత్తి పరిశ్రమను నెలకొల్పుతామని హామీ ఇచ్చారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో రోడ్ల సమస్యలు బాగా ఉన్నాయని ఎల్లారెడ్డి ప్రజలు బిజెపికి ఆశీర్వదించి సుభాష్ రెడ్డిని గెలిపిస్తే రోడ్ల విషయంలో సుభాష్ రెడ్డి అడిగిన అన్ని పనులను కేంద్ర నిధులతో మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణలో కేంద్రం ఇచ్చిన విధులతోనే భారాస సర్కార్ పథకాలు చేపట్టిందని కేంద్ర రాష్ట్ర రోడ్డు రహదారుల శాఖ మంత్రివర్యులు పేర్కొన్నారు. అంతేకానీ పథకాల్లో రాష్ట్ర నిధులు సూన్యమన్నారు. పంటలకు మద్దతు ధర కల్పించింది ఎరువులకు సబ్సిడీ ఇచ్చిన ఘనత మోడీదేనాని కొనియాడారు. తెలంగాణలో అన్ని రేట్లు ఎక్కువయినని విమర్శించారు. దేవాలయ భూములను అన్యకాంతం చేసి ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్నారు అని ఆరోపించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెచ్చిన ఫసల్ బీమా పథకాన్ని అమలు చేయకుండా రైతులను ఆయుష్మాన్ భారత్ అమలు చేయకుండా పేదలకు కేసీఆర్ మోసం చేస్తున్నారని మండిపడ్డారు. తాము అధికారులకు రాగానే ఫజల్ భీమా ఆయుష్మాన్ భారత్ పథకాలను అమలు చేస్తామని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ అంటే కుటుంబ పాలనాని గడ్కారీ విమర్శించారు. తెలంగాణలో కెసిఆర్ కుటుంబ పాలన సాగిస్తున్నారని ఇది ఎక్కడి సాంప్రదాయమని మండిపడ్డారు. కుటుంబ పాలనకు బిజెపి వ్యతిరేకంగా మేం పోరాడుతున్నాం యువత బలిదానాలతో ప్రత్యేక తెలంగాణ ఏర్పడితే కేసీఆర్ రాష్ట్ర అభివృద్ధిని పక్కనపెట్టి తన కుటుంబ అభివృద్ధి కోసం పని చేస్తున్నారు. ఇది కుటుంబ పాలనకు వ్యతిరేకంగా జరుగుతున్న ఎన్నికలు కుటుంబ పాలనకు ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. సీఎం నుంచి సీఎం కొడుకు కావాలని, మంత్రి నుంచి మంత్రి కొడుకు కావాలని ఇలా కుటుంబం కుటుంబం పాలన కొనసాగుతుందని ఎద్దేవ చేశారు. దేశంలోనే ప్రాంతీయ పార్టీలు కుటుంబ ప్రయోజన కోసం పాలిస్తుండగా బిజెపి మాత్రం దేశం కోసం పాలన సాగిస్తుందని అన్నారు. రాష్ట్రంలో అవినీతి కుటుంబ పాలన పోవాలంటే బీజేపీని గెలిపించాలని కోరారు.

# కెసిఆర్ దొరహంకారాన్ని తరిమి కొట్టండి

### తెలంగాణలో ఇందిరమ్మరాజ్యం తెద్దాం

### పరకాల సభలో పిసిసి చీఫ్ రేవంత్ పిలుపు



**వరంగల్,నవంబర్20 :** దొరల రాజ్యాన్ని బొందపెట్టి ఇందిరమ్మ రాజ్యం తేవాలని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. తెలంగాణలో దొరహంకారాన్ని తుదముట్టించాలని అన్నారు. ప్రజలు కెసిఆర్ అహంకారాన్ని అణచాలని అన్నారు. సోమవారం నాడు పరకాల విజయభేరి సభలో రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ..ఇందిరమ్మ రాజ్యం అంటే బీఆర్ఎస్ నేతలు హేళన చేస్తున్నారు. దొరల రాజ్యం కావాలా, ఇందిరమ్మ రాజ్యం కావాలా తేల్చుకోండన్నారు. ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చాం, భూమిలేని పేదలకు భూపంపిణీ చేశాం. బడి, గుడి, నీళ్లు ఇచ్చింది ఇందిరమ్మ రాజ్యమే. 'దొర ఏందిరో' అని పిడికిలి ఎత్తింది ఇందిరమ్మ రాజ్యం. ఎస్సీ, ఎస్టీలు పదవులు అనుభవించేలా ఇందిరమ్మ రాజ్యం చేసింది. తెలంగాణ ప్రజల ఆకాంక్ష అయిన తెలంగాణను ఇందిరమ్మ రాజ్యం ఇచ్చిందని రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. కొండా దంపతులు పరకాల నుంచి వెళ్లాక కాంగ్రెస్ పార్టీ శ్రేణులపై అక్రమ కేసులు పెట్టారని, అయినా ఇన్నేళ్లు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అణచివేతను తట్టుకున్నారని అన్నారు. కడుపులో పెట్టుకొని కాపాడే రేవూరి మీకోసం వచ్చాడు. నిండు చెరువులా సభకు జనం కదిలివచ్చారు. సాయుధ రైతాంగ పోరాటానికి పరకాల ఫిరంగిలా మారింది. తెలంగాణ ఉద్యమాన్ని పరకాల ఉవ్వెత్తున ఎగిసేలా చేసింది. తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ జన్మస్థలం కూడా పరకాలనే అని గుర్తుంచుకోవాలన్నారు. సార్ కలలు కన్న తెలంగాణ రాలేదని, ఆయన ఉంటే బాధపడేవారని అన్నారు. ప్రత్యేక నిధులు ఇచ్చి పరకాలను అభివృద్ధి చేస్తామన్నారు. కేసీఆర్ మాటలు చూస్తే మందేసి, మతి తప్పి మాట్లాడినట్లు ఉందన్నారు. తెలంగాణలో అరాచకం రాజ్యమేలుతోందని, రాచరిక పాలన సాగుతోందన్నారు. కేసీఆర్ పాపం పండింది, ఆయన పాలనకు కాలం చెల్లింది. కేసీఆర్ ను ఇంటికి పంపించాల్సిన సమయం వచ్చేసింది. తెలంగాణలో అత్యధిక మెజారిటీతో కాంగ్రెస్ ను గెలిపించాలన్నారు. ఆరు గ్యారంటీలను కచ్చితంగా అమలుచేస్తాం, ఈ బాధ్యత తాను తీసుకుంటానన్నారు.

# ఇందిరమ్మ రాజ్యం అంటేనే దోపిడీ

**(మొదటిపేజీ తరువాయి)**

బాగా ఆలోచించి ఓట్లు వేయాలని సీఎం కేసీఆర్ సూచించారు. ఈ జిల్లా మహనీయులు పుట్టిన జిల్లా అని కొనియాడారు. 'ఈ జిల్లా వట్టికోట ఆళ్వారు స్వామి పుట్టిన జిల్లా. ఇది నర్రా రాఘవరెడ్డి ఉద్యమాలు చేసిన గడ్డ. బాగా చైతన్యం ఉండే ప్రాంతమని నా విశ్వాసం. ఎన్నికలు వస్తుంటయ్.. పోతుంటయ్. ఎన్నికలు రాగానే గడబిడ గావద్దు. ఎవరో చెప్పింది నమ్మి ఓటేయొద్దు. బాగా ఆలోచించి ఓటేయాలె. అందుకు కావాల్సిన ప్రజాస్వామ్య పరణతి మనలో రావాలె. మీరు ఆషామాషీగా ఓటేస్తే గెలువాల్సిన వాళ్లు కాకుండా ఇతరులు గెలుస్తరు. అప్పుడు వాళ్ల పాలన బాగున్నా లేకున్నా ఐదేండ్లు భరించాలె. కాబట్టి ఓటేసేటప్పుడు అభ్యర్థుల గుణగణాలను చూడాలె. ఆ అభ్యర్థుల వెనుక ఉన్న పార్టీల చరిత్రను పరిశీలించాలె. ఏ పార్టీ చరిత్ర ఏంది..? తెలుసుకుని ఓటేయాలని సీఎం చెప్పారు. 'బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ కోసం పుట్టింది. తెలంగాణ ప్రజల హక్కుల కోసం, తెలంగాణ ప్రజల బాగుకోసం పుట్టింది. 15 ఏండ్లు ఉద్యమం చేసి తెలంగాణను సాధించింది. కాంగ్రెస్ పార్టీ ఉన్న తెలంగాణను ఊడగొట్టింది. పొత్తు పెట్టుకుంటే తెలంగాణ ఇస్తమని 2004ల టీఆర్ఎస్‌తోటి పొత్తుపెట్టుకుంది. ఎన్నికల్లో గెలిచినంక మాట తప్పింది. కేసీఆర్ సచ్చుడో.. తెలంగాణ వచ్చుడో అని గట్టిగ కొట్లాడినంక ఆఖరికి దిగొచ్చి తెలంగాణ ఇచ్చింది. ఇది కాంగ్రెస్ పార్టీ చరిత్ర. కానీ బీఆర్ఎస్ పార్టీ పదేండ్ల పాలనలో ప్రజల సంక్షేమానికే ప్రాధాన్యం ఇచ్చినం. పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు చేపట్టినం. ఇవన్నీ మీకు తెలిసినవే' అని సీఎం అన్నారు. 'రైతుల సంక్షేమం కోసం కూడా బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక నిర్ణయాలు తీసుకున్నది. మీ దగ్గర మూసీ ప్రాజెక్టు ఉంది. గతంలో నీటి తీరువాను వసూలు చేసేటోళ్లు. మేం దాన్ని రద్దు చేసినం. 24 గంటల కరెంటు ఉచితంగా ఇస్తున్నం. రైతుబంధు ఇస్తున్నం. అదృష్టం బాగాలేక రైతు చనిపోతే రైతుబీమా ఇస్తున్నం. 7,500 కొనుగోలు కేంద్రాలు పెట్టి మీరు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొంటున్నది. ఇవన్నీ మీ కళ్లముందు జరుగుతున్నయే. కానీ కాంగ్రెస్ పార్టీ 50 ఏండ్ల పాలనలో కనీసం మంచి నీళ్లు కూడా ఇయ్యలే' అని సీఎం విమర్శించారు. బీఆర్ఎస్ అభ్యర్థి చిరుమర్తి లింగయ్యకు కమ్యూనిస్టు సోదరులంతా మద్దతు ఇవ్వాలని ముఖ్యమంత్రి కేసీఆర్ కోరారు. లింగయ్య ప్రజల్లో ఉండే మనిషి. ఆయన వ్యక్తిగత పనులు ఏ రోజు అడగలేదు. కాల్వలు, అయిటిపాముల ఎత్తిపోతల, బ్రాహ్మణ వెల్లెంల, హాస్పిటల్ల గురించి అడిగిండు. ప్రజలకు అందుబాటులో ఉండే వ్యక్తి, బ్రహ్మాండంగా గెలిపించండి. లింగయ్య గెలుపును ఎవడు ఆపలేడు. ప్రజా శక్తి ముందు వ్యక్తులు ఎవరేం చేయలేరు. కాయలు ఉన్న చెట్టు మీదనే రాళ్లు పడుతాయి. రంది పడాల్సిన అవసరం లేదు. ఇంత ప్రజా శక్తి నీ వెంట ఉన్నది.. తప్పకుండా విజయం నీదే.. అందులో అనుమానమే లేదు. లింగయ్యను గెలిపించండి.. ఇది వెనుకబడ్డ ప్రాంతం కాబట్టి, ప్రత్యేక శ్రద్ధ పెట్టి దీన్ని అభివృద్ధి చేసే బాధ్యత నేను తీసుకుంటాను అని కేసీఆర్ హామీ ఇచ్చారు.

# ఆత్మహత్యలు, నిరుద్యోగంలో తెలంగాణ నంబర్ వన్

**(మొదటిపేజీ తరువాయి)**



చార్మినార్ జోన్ లో కలిపే అంశాన్ని కాంగ్రెస్ పరిగణనలోకి తీసుకుంటుంది. నర్సాపూర్ లాంబాడి సోదరుల అడ్డా అని, లాంబాడాల అభివృద్ధికి ఈ ప్రభుత్వం చేసిందేం లేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే నర్సాపూర్ పరిధిలోని లంబాడా తండాల అభివృద్ధి కోసం రూ.100 కోట్ల ప్రత్యేక నిధులు ఇచ్చే బాధ్యత కాంగ్రెస్ తీసుకుంటుందన్నారు. రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ చేస్తామన్న సీఎం కేసీఆర్ బొందలగడ్డ తెలంగాణగా మార్చారంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రాన్ని నెంబర్ వన్ చేస్తానని చెప్పి.. తాగుబోతుల అడ్డాగా, రైతుల ఆత్మహత్యల్లో, నిరుద్యోగ సమస్యల్లో తెలంగాణను నెంబర్ వన్ చేశారంటూ సీఎం కేసీఆర్ పాలనను విమర్శించారు. అమ్ముడుపోయి కేసీఆర్ పంచన చేరిన వారిని అసెంబ్లీ గేటు తాకనివ్వద్దు అన్నారు. ఇందిరమ్మ రాజ్యం అంటే ఆకలి కేకల రాజ్యం అని కేసీఆర్ అంటుండు.. మన లాంబాడాలను ఎస్టీ జాబితాలో చేర్చిన పార్టీ ఇందిరమ్మదేనన్నారు. తండాల్లో, మారుమూల పల్లెల్లో పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ. భూమి అంటే ఆత్మగౌరవం అని, 25 లక్షల ఎకరాల అసైన్డ్ భూములను పంచిన రాజ్యం ఇందిరమ్మ రాజ్యం అని పేర్కొన్నారు. దళితులు ఆత్మగౌరవంతో తలెత్తుకునేలా చేశాం. పోడు భూములకు పట్టాలు ఇచ్చిన రాజ్యం ఇందిరమ్మ రాజ్యం. సాగునీటి ప్రాజెక్టులు కట్టి వ్యవసాయానికి సాగునీరు అందించింది కాంగ్రెస్. స్థానిక సంస్థల్లో ఆడబిడ్డలకు రిజర్వేషన్లు కల్పించాం. ఇందిరమ్మ రాజ్యం లేకపోతే.. సోనియాగాంధీ తెలంగాణ ఇవ్వకపోతే కేసీఆర్ కుటుంబం అడక్కు తినేదంటూ తీవ్ర వ్యాఖ్యలుచేశారు. సిద్దిపేటలో సింగిల్ విండో డైరెక్టర్ గా కేసీఆర్ కు అవకాశం ఇచ్చింది ఇందిరమ్మ రాజ్యం.. కాంగ్రెస్ కాదా అని రేవంత్ ప్రశ్నించారు. గతంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా నిన్ను నియమించిన సంజయ్ గాంధీ ఇందిరమ్మ కుమారుడు అనే సంగతి మరిచిపోయావా కేసీఆర్?. తిన్నింటి వాసాలు లెక్కబెట్టే కేసీఆర్ కు ప్రజలు బుద్ధిచెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. తెలం గాణలో అరాచకం రాజ్యమేలుతోందని, రాచరిక పాలన సాగుతోం దన్నారు. కేసీఆర్ పాపం పండింది, ఆయన పాలనకు కాలం చెల్లింది. కేసీఆర్ ను ఇంటికి పంపించాల్సిన సమయం వచ్చేసింది. తెలంగాణలో అత్యధిక మెజారిటీతో కాంగ్రెస్ ను గెలిపించాలన్నారు. ఆరు గ్యారంటీలను కచ్చితంగా అమలుచేస్తాం, ఈ బాధ్యత తాను తీసుకుంటానన్నారు.

## కాంగ్రెస్ ఫేక్ గ్యారంటీలను ప్రజలు నమ్మడం లేదు

**(మొదటిపేజీ తరువాయి)**

తమ పార్టీకి మద్దతు రావడం సంతోషంగా ఉందన్నారు. బీఆర్?ఎస్?కు వ్యతిరేకంగా ప్రజలు స్పందిస్తున్నారన్న ఆయన.. ఆ పార్టీ ప్రచార వాహనాలను ప్రజలు స్వచ్ఛందంగా అడ్డుకుంటున్నారని తెలిపారు. హైదరాబాద్?లో మీడియా సమావేశం నిర్వహించిన ఆయన ఈ మేరకు మాట్లాడారు. మన మోదీ గ్యారంటీ – బీజేపీ భరోసాపేరుతో ప్రకటించిన ఎన్నికల ప్రణాళికను ప్రజలు ఆదరిస్తున్నారని తెలిపారు. ఇదే సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఫేక్ గ్యారంటీలను ప్రజలు నమ్మడం లేదని విమర్శించారు. గతంలో కాంగ్రెస్, ప్రస్తుతం బీఆర్?ఎస్ పార్టీల? పాలన అవినీతిమయమైందని.. ఆ రెండు పార్టీల నేతలు ప్రజల సంపదను దోచుకున్నారని ఆయన ఆరోపించారు. భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చాక గ్రామ పంచాయతీల నుంచి సచివాలయం వరకు అవినీతి లేని పరిపాలన అందిస్తామని స్పష్టం చేశారు. బీజేపీకి అన్ని వర్గాల ప్రజల నుంచి మద్దతు లభిస్తోంది. బీసీలు, ఎస్సీల నుంచి మద్దతు రావడం సంతోషంగా ఉంది. బీఆర్?ఎస్?కు వ్యతిరేకంగా ప్రజలు స్పందిస్తున్నారు. ఆ పార్టీ ప్రచార వాహనాలను స్వచ్ఛందంగా అడ్డుకుంటున్నారు. అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగే విధంగా మేనిఫెస్టోను రూపొందించాం. బీజేపీ ప్రభుత్వం వచ్చాక గ్రామ పంచాయతీ నుంచి సచివాలయం వరకు అవినీతి లేని పరిపాలన అందిస్తామన్నారు. ముఖ్యమంత్రి అవినీతిపై ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా సుప్రీంకోర్టు విశ్రాంత జడ్జితో విచారణ జరిపిస్తామని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ నేతలు ప్రజల సంపదను దోచుకున్నారని ఆరోపించారు. రాష్ట్ర ఆర్థిక మూలాలను కేసీఆర్ సర్కార్ దెబ్బ తీసిందని.. ఆర్థికంగా రాష్ట్రాన్ని కోలుకోలేని స్థితికి తీసుకువచ్చిందని దుయ్యబట్టారు. 1వ తేదీన జీతాలు ఇవ్వలేని స్థితిలో మన రాష్ట్ర ప్రభుత్వం ఉందన్న ఆయన.. బీఆర్ఎస్, కాంగ్రెస్ గెలిస్తే తెలంగాణ అభివృద్ధి కుంటుపడుతుందని మండిపడ్డారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే డబుల్ ఇంజిన్ సర్కార్ ఉంటేనే సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. కేసీఆర్ అవినీతిపై సుప్రీంకోర్టు విశ్రాంత జడ్జితో విచారణ జరిపిస్తాం. కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ నేతలు ప్రజల సంపదను దోచుకున్నారు. రాష్ట్ర ఆర్థిక మూలాలను భారత్ రాష్ట్ర సమితి దెబ్బ తీసింది. ఆర్థికంగా రాష్ట్రాన్ని కోలుకోలేని స్థితికి తీసుకొచ్చింది. బీఆర్ఎస్, కాంగ్రెస్ గెలిస్తే తెలంగాణ అభివృద్ధి కుంటుపడుతుంది. రాష్ట్రం అభివృద్ధి జరగాలంటే డబుల్ ఇంజిన్ సర్కార్ ఉంటేనే సాధ్యమని అన్నారు. బీజేపీ మేనిఫెస్టో ప్రకటన తర్వాత ఎన్నికల ప్రచారాన్ని ఉద్ధృతం చేశామని కిషన్‌రెడ్డి తెలిపారు. తమ అంచనాలకు మించి అన్ని వర్గాల నుంచి విశేష స్పందన లభిస్తోందని వివరించారు. ప్రజలు బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా ఉన్నారని.. ఒక నిశ్శబ్ద విప్లవం రాబోతుందని పేర్కొన్నారు. కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్‌లో కాంగ్రెస్ ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు కాలేదన్నారు. రాహుల్‌గాంధీకి బీజేపీని విమర్శించే నైతిక హక్కు లేదని మండిపడ్డారు. ఈ క్రమంలోనే రాష్ట్రంలో ప్రధాని ఆరు సభలను ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్న ఆయన.. మోదీ పర్యటన ప్రతిపాదనను సీఎం కార్యాలయానికి పంపించామని స్పష్టం చేశారు.

# పోరాట పటిమను కనబర్చలేక చతికిల ..!

ప్రపంచకప్‌ను ఆస్ట్రేలియా ఎగరేసుకుపోయింది. ఆషామాషీగా కాకుండా పక్కాగా, సమిష్టి పోరాటంతో ఆసిస్ ప్లేయర్లు పోరాడారు. వారి పోరాటంతో పోల్చుకుంటే టీమిండియా సభ్యులు ఎక్కడా పోరాటపటిమ కనబర్చలేక పోయారు. లీగ్ దశలో 9, తరవాత సెమీఫైనల్లో కలిపి గత పది పోటీల్లో చూపిన తెగువ ఫైనల్ మ్యాచ్‌లో ఎక్కడా కానరాలేదు. టాస్ ఓడితే ఎలా బ్యాటింగ్ చేయాలో ముందే నిర్ణయించుకుని ఉంటారు. ఎలా దూకుడుగా ఆడాలో వ్యూహం పన్ని ఉంటారు. కానీ మైదానంలో మాత్రం అలాంటిదేమీ కనబడలేదు. శుభమన్‌గిల్ ఔట్ అయ్యాక కూడా కెప్టెన్ రోహిత్‌శర్మ దూకుడుగా ఆడాడు. మైదానంలో పరుగుల వేగాన్ని పెంచాడు. అప్పుడు రన్ రేట్ 7పైనే ఉంది. దురదృష్టవశాతాత్తు శర్మ ఔట్ అయ్యాక కోహ్లీ, కెఎల్ రాహుల్, సూర్య కుమార్ యాదవ్ ఇలా అంతా విఫలమయ్యారు. శ్రేయస్ అయ్యర్ ఔట్ కూడా అనుమానాస్పదమే. ఇలా ఒకరివెనక ఒకరుగా ఔట్ కావడం గమనార్హం. గట్టిగా పోరాడాలన్న తపన ఎక్కడా బ్యాటర్లలో కనిపించ లేదు. దూకుడు ప్రదర్శించలేక పోయారు. బ్యాంటింగ, బౌలింగ్,ఫీల్డింగుల్లో పూర్తిగా విఫల మయ్యారు. గత పది మ్యాచుల్లో ఆడిన తెగువ, పోరాటం క్కడా కనిపించలేదు. ఓ కల లాంటి పరుగుకు ... పీడకల లాంటి ముగింపు! ఇలా అద్భుత అవ కాశం చేజారింది.. ప్రారంభం నుంచి పరుగుల వరద పారించి.. వికెట్ల వేటలో దూసుకుపోయి.. ఆల్‌రౌండ్ ప్రదర్శనతో అదరగొట్టి.. పదికి పది మ్యాచ్‌లూ గెలిచి ప్రత్యర్థులకు అందనంత ఎత్తులో నిలిచిన అజేయ శక్తి ఆఖరి మెట్టుపై బోల్తా కొట్టింది. ఆశల పల్లకిలో ఊరేగుతూ అద్భుత ముగింపు కోసం ఎదురుచూసిన అభిమానులను తీవ్ర నిరాశకు గురి చేస్తూ టీమ్‌ఇండియా వన్డే ప్రపంచకప్ ఫైనల్లో పరాజయం పాలైన తీరు మాత్రం తట్టుకోలేని విధంగా ఉంది. దీంతో క్రికెటర్ల మనసులు ముక్కల య్యాయి. ఫైనల్ వరకు అప్రతిహాత విజయాలతో దూసుకొచ్చిన టీమిండి యాకు ఫైనల్లో పోరాట పటిమ కనబర్చక పోవడం ఆశ్చర్యానికి గురి చేసింది. ఈసారి కప్పు మనదే అన్నంతగా టీమిండియా బలాన్ని ప్రదర్శిం చింది. అలాంటి అంచనాలను తలకిందులు చేస్తూ రోహిత్ సేనను ఫైనల్లో మట్టికరవడం నిరాశకు గురిచేసేదే. తొలుత బ్యాటింగ్‌లో టీమిండియాను తక్కువ పరుగులకే అవుట్ చేసిన ఆస్ట్రేలియా ఆ తర్వాత సునాయా సంగా లక్ష్యాన్ని ఛేదించి ఆరోసారి ప్రపంచకప్‌ను ముద్దాడింది. టీంఇండియా నిర్ణీత 50 ఓవర్ లలో 240 పరుగులు చేయడానికి అపసోపాలు పడింది. తొలి పది ఓవర్ల ఆటను విశ్లేషిస్తే మూడువందల పరుగులు దాటుతుందని అంచనా వేశారు. నిజంగా అలా జరిగివుంటే కొంతయినా పోరాటం చేసేందుకు బౌలర్లకు అవకాశం ఉండేది. పిచ్ బౌలింగ్‌కు అనుకూలిస్తుందన్న అంచనాలు నిజం చేస్తూ కంగారు బౌలర్లు కట్టడి చేశారు. రోహిత్ శర్మ ధాటిగా ఆడినా శుభ్‌మన్ గిల్ ఆదిలోనే అవు ట్ కావడంతో టీమిండియాకు షాక్ తగిలింది. ఓ రకంగా చెప్పాలంటే రోహిత్‌శర్మ వెనుదిరిగడంతో భారత్ కష్టాలు మొదలయ్యాయి. కేవలం 31 బంతుల్లో 47 పరుగులు చేసి రోహిత్ వెనుదిరిగాడు. శ్రేయస్స్ అయ్యర్ ఇలా వచ్చి అలా అవుటైపోవడంతో భారత్ స్వల్ప వ్యవధిలోనే మూడు వికెట్లు కోల్పోయింది. 81 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయి టీమిండియా కష్టాల్లో పడింది. పిచ్ నెమ్మదించడంతో బ్యాట్‌పైకి బంతి అస్సలు రాకపోవడంతో విరాట్ కోహ్లీ, రాహుల్ ఆచితూచి ఆడారు. 81 పరుగుల 148 పరుగుల వరకు మరో వికెట్ పడకుండా జాగ్రత్త పడ్డారు. కనీసం ఒక్క ఫోర్ కూడా కొట్టే సాహసం చేయలేదు. విరాట్, రాహుల్ నెమ్మదించడంతో పరుగులు రావడమే గగనమైపోయింది. ఈక్రమంలో విరాట్ కోహ్లీ వరుసగా అయిదో అర్ధ సెంచరీని పూర్తి చేసుకున్నా కానీ తరవాత ఔటవ్వడంతో ఆశలు నీరుగారాయనే చెప్పాలి. ఎన్నో ఆశలు పెట్టుకున్న సూర్యకుమార్ యాదవ్ కూడా 28 బంతుల్లో 18 పరుగులు చేసి అవుటై టీమిండియా ఆశలపై నీళ్లు పోశాడు. కనీసం 250 పరుగులైనా చేస్తుందనుకున్న భారత్... బౌలర్లు సమర్థంగా బౌలింగ్ చేయడంతో 240 పరుగులకే కుప్ప కూలింది.

టీమిండియా బౌలర్లు మ్యాచ్‌ను బలంగానే ప్రారంభించారు. ఆరంభంలోనే వార్నర్ వికెట్ తీసి షమీ శుభారంభం ఇచ్చాడు. ఆ తర్వాత మిచెల్ మార్ష్, స్టీవ్ స్మిత్ కూడా వెంటనే అవుటవ్వడంతో ఆసిస్ 47 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. మ్యాచ్‌లో టీమిండియా బౌలర్లు పట్టు బిగించేలానే కనపడ్డారు. కానీ ట్రానిస్ హెడ్ అద్భుత ఇన్నింగ్స్ ఆడాడు. 120 బంతుల్లో 137 పరుగులతో కంగారులకు మరచిపోలేని విజయం అం దించాడు. లబుషేన్.. ట్రానిస్ హెడ్‌కు మంచి సహకారం అందించాడు. అయితే గెలుపు మనదే అన్న భరోసాలో ఉన్న సమయంలో టీమిండియా ఓటమిని 140 కోట్ల మంది భారతీయులు జీర్ణించుకోలేకపోతున్నారు. మనవాళ్లు విజయం సాధిస్తారు.. 20 ఏళ్ల కింద ఆసీస్ చేతిలో ఎదురైన పరాభవానికి బదులు తీర్చుకుంటారని ఎదురుచూసిన వారిని ఓటమి ఎంతో బాధిస్తోంది. అయితే, ఈ మ్యాచ్‌లో 47 పరుగులకే మూడు వికె ట్లు తీసిన మన బౌలర్లు.. ఆ తర్వాత ఒక వికెట్ కూడా పడుగొట్టలేక పో యారు. అందుకు కారణం లేకపోలేదు. పగటి సమయంలో మొదట బౌలింగ్‌కు అనుకూలిం చిన స్టేడియం పిచ్.. ఆ తర్వాత పిచ్‌పై తేమ పడే కొద్దీ బ్యాటింగ్‌కు అనుకూలంగా మారి పోయింది. అనగా ఎండ తీవ్రత తగ్గి చల్లటి వాతావరణ వచ్చే సమయానికి పిచ్ క్రమంగా బ్యాటింగ్‌కు అనుకూలించింది. దీంతో సెకండ్ బ్యాటింగ్‌కు దిగిన ఆసీస్ ఈజీగా టార్గెట్ ఛేధించింది. పిచ్‌పై ముందుగానే ఓ అంచనాకు వచ్చిన ఆసీస్ కెప్టెన్ ప్యాట్ కమ్మిన్స్ ఈ కారణంగానే టాస్ గెలిచిన వెంటనే బౌలింగ్ ఎంచుకున్నాడు. దీంతో ఆసీస్ బౌలర్లు తమ సత్తా చాటారు. విపరీతమైన స్వింగ్ తిరిగింది. దీంతో భారత బ్యాటర్లు పరుగులు చేయడం ఇబ్బందిగా మారింది. మొత్తంగా రెండు దశాబ్దాల తర్వాతా అదే దృశ్యం 2003 పున రావృతం అయ్యింది. టోర్నీ ఆరంభం నుంచి ఎంతో అద్భుతంగా ఆడినా ఆఖరికి మిగిలింది నిరాశే. అంతిమ సమరంలో రోహిత్ సేన బోల్తా కొట్టింది. మన ప్రయాణం పడుతూ లేస్తూ సాగి ఉంటే.. అదృష్టం వల్లే మన జట్టు ముందంజ వేసి ఉంటే.. జట్టులో ఏవైనా లోపాలు కనిపించి ఉంటే.. ఆశలు, అంచనాలు తగ్గించుకునేవాళ్లం! కానీ ఎన్నడూ చూడని ఆధిపత్యం.. ఎవ్వరు ఎదురొచ్చినా తగ్గేదేలేదన్నట్లుగా సాగిపోయిన రోహిత్‌సేనను చూశాక.. ప్రపంచకప్పును భారత్ మూడోసారి సాధి స్తుందనే అనుకున్నాం. కానీ ఊహించనిది జరిగింది.. కల చెదిరింది.. కప్పు చేజారింది.. అందుకే ఈ ఓటమి జీర్ణించుకోలేనిది..

# వైద్యులకు రోగులకు వారధులు ఫార్మసిస్టులు

## నవంబర్ 16నుండి 22... జాతీయ ఫార్మసీ వారోత్సవాలు



(రామ కిష్టయ్య సంగన భట్ల)
94405 95494

ప్రజలు, ప్రభుత్వాలు ఫార్మసిస్ట్ ల గురుతర సేవలను గుర్తించటానికి, ఫార్మసిస్ట్ లు తమను తాము పునరంకితం చేసికొనటానికి ఇండియన్ ఫార్మస్యూటికల్ అసోసియేషన్ (ఐపిఏ) నవంబర్ మూడవ వారాన్ని జాతీయ ఫార్మసీ సప్తాహం గా ప్రతి ఏటా పాటిస్తున్నది. అంటే జాతీయ ఫార్మసీ వారోత్సవాలను నవంబర్ 16, నుండి నవంబర్ 22 వరకు ఏటా జరుపు కుంటారు. ఫార్మాస్యూటికల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా మరియు ఢిల్లీ ఫార్మాస్యూటికల్ ట్రస్ట్ సంయుక్తంగా వృత్తిపరమైన ఔషధ తయారీదార్ల ప్రతిష్టను పెంచడమే లక్ష్యంగా వారోత్సవాల కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఔషధం లేనిది చికిత్స లేదు. ఔషధ పరిశోధన, ఆవిష్కరణ, ఉత్పత్తి, పంపిణి, నిలువ, వితరణ, పర్యవేక్షణ, గుణదోష నిర్ధారణ వంటి అన్ని దశలు ఫార్మసిస్ట్ ల పరిధిలోని అంశాలు. భారతదేశంలో 11.25 లక్షల ఫార్మసిస్ట్ లు నిత్యం ప్రజలకు సేవలు అందిస్తున్నారు. దేశంలోని ఫార్మసిస్ట్ లందరికి 1939లో ఏర్పడిన ఇండియన్ ఫార్మస్యూటికల్ అసోసియేషన్ (ఐపిఏ) ప్రాతినిధ్యం వహిస్తున్నది.కేంద్ర ప్రభుత్వ పరిధిలోని డ్రగ్ టెక్నికల్ అడ్వైసరీ బోర్డ్ సభ్యురాలుగా ఐ పి ఏ ప్రభుత్వానికి మార్గదర్శనం చేస్తుంది.ఐరోపా ఖండ వాసుల వలసలతోనే దేశంలోనికి అలోపతి వైద్యం ప్రవేశించింది.




ఫార్మసి వృత్తి బ్రిటన్ లో అపోతెకరీ నుంచి, కెమిస్ట్ డ్రగిస్ట్ వంటి దశలను దాటి ఫార్మసిస్ట్ గా పరిణమించింది. దేశంలో మొదటి అలోపతి జెనరల్ హాస్పిటల్ 1664లో మద్రాస్ లో ఏర్పాటు కాగా, మొదటి కమ్యూనిటి ఫార్మసి 1811లో కోల్‌కతాలో ప్రారంభం అయింది. ఆసియా లోనే తొలి ఫార్మసి కళాశాల గోవా లోని పంజింలో 1842లో పోర్చుగీస్ ప్రభుత్వం వారిచే ప్రారంభమైంది.ఆరోగ్యంపై ప్రతి వారికీ శ్రద్ధ ఉండడం సహజం. ఆరోగ్యం కోసం ప్రపంచంలోని ప్రతి ఒక్కరూ నానా పాట్లు పడుతుంటారు. చికిత్స కన్నా, నివారణే నయమని, ఇప్పుడిప్పుడే చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఏ చిన్నపాటి రోగం వచ్చినా, వెంటనే మందులు తీసుకుంటున్నారు. ఆరోగ్య మెరుగుదలలో మందులు ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి. ఇంతకూ మందులను ఎవరు మెరుగు పరుస్తారో, ఎవరు తయారు చేస్తారో తెలుసా? ఫార్మాసిస్టులు. వైద్య బృందంలో ఫార్మసిస్టుల ప్రాముఖ్యత ఎంతో ఉంది. చికిత్స, ఉత్పత్తులను సమర్థవంతంగా ఉపయోగించడం ద్వారా రోగులకు ఆరోగ్య సేవలను మెరుగు పరచడం ఔషధ నిపుణుల ప్రాథమిక లక్ష్యం. వాస్తవానికి ఫార్మాసిస్టు రెండో వైద్యుడిగా పరిగణించ బడతాడు. రోగులకు కావాల్సిన మందులను, ఏ రోగికి ఎంత మోతాదులో కావాలో నిర్ధారిస్తాడు. అంతేకాదు వాటి వల్ల ప్రయోజనాలు కలిగేలా చేస్తాడు. దుష్ప్రభావాలు కలగకుండా మార్గ నిర్దేశాలు చేస్తాడు. క్లినికల్ ఫలితాలను మెరుగు పరచడానికి మందులు వాటి వాడే పద్ధతిని, సురక్షితమైన వాడకాన్ని కూడా ప్రోత్సహిస్తాడు. ప్రపంచం లోని ప్రతి ఒక్క రోగికీ అందరికీ సురక్షితమైన మరియు సమర్థ వంతమైన మందులు అందించేందుకు అనుక్షణం ఫార్మా సిస్టులు కృషి సల్పుతారు. ఔషధాల వాడకాన్ని మెరుగు పరచి, రోగుల భద్రతను నిర్ధారించే మరియు పరిరక్షించేందుకు ఫార్మాసిస్టులు అత్యంత కీలకమైన పాత్ర పోషిస్తారు. ప్రజల ఆరోగ్య భద్రత రీత్యా మెడిసిన్స్ లోని లోపాలను తగ్గించేందుకు ఫార్మా సిస్టులు ఎక్కువగా కృషి చేస్తారు. ఫార్మాసిస్టులు వారి విస్తృత జ్ఞానం మరియు నైపుణ్యాన్ని ప్రజల ఆరోగ్యాల కోసం ఉపయోగిస్తారు. ఏ ఒక్క రోగిని హాని కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత వారిపై ఉందనే విషయాన్ని అనుక్షణం గుర్తుంచుకుని, పని చేస్తారు. వారు తయారు చేసిన మెడిసిన్స్ నుండి ఉత్తమ ఫలితం వచ్చేలా చాలా కృషి చేస్తారు. చాలా మంది వారి పని, తాము సూచించిన మందులను అప్పగించడమే అనుకుంటారు. కానీ జ్ఞానం, అనుభవ పరంగా వారు డాక్టర్ కంటే ఏ మాత్రం తక్కువ కాదు. ఫార్మాసిస్టులకు మెడిసిన్స్, వాటి దుష్ప్రభావాల గురించి సంపూర్ణ అవగాహన ఉంటుంది. ప్రధానంగా వైద్యుల వద్దకు వెళ్లలేని, వైద్యం చేయించు కోలేని నిరు పేదలకు, ఔషధాలను అందించడం లోనూ వారు ఎక్కువ బాధ్యత వహిస్తారు. ఫార్మాసిస్టును కూడా ఒకరకంగా వైద్యుడి లాగే తెల్లటి కోటు ధరించి, మందులు పంపిణీ చేసే ఆరోగ్య సంరక్షక నిపుణుడిలా భావించ వచ్చు. కాని ఔషధ పంపిణీకి మించి ఫార్మాసిస్టు పాత్ర విస్తరిస్తుందని మనం తెలుసుకోవాలి. రోగులకు హాని లేదా మరణానికి మరో ప్రధాన కారణం ఔషధ లోపం అని కొన్ని అధ్యయనాలు చెపుతున్నాయి. లోపం తరచుగా శాశ్వత అవయవ నష్టం, పక్షవాతం లేదా మరణానికి దారి తీస్తుంది. ఇంటర్నేషనల్ ఫార్మాస్యూటికల్ ఫెడరేషన్ 2009 ఇస్తాంబుల్ (టర్కీ)లో జరిగిన వరల్డ్ కాంగ్రెస్ ఆఫ్ ఫార్మసీ అండ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ లో గుర్తించింది. 1912 సంవత్సరం లోనే సెప్టెంబర్ 25న ఫార్మాసిస్టు డే జరుపు కోవడానికి ఎంపిక చేయ బడి, అప్పటి నుండి ఫార్మాస్యూటికల్ ఫెడరేషన్ ప్రారంభించ బడింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రపంచ వ్యాప్తంగా కనీసం 2.6 మిలియన్ ఫార్మసిస్టులు ఇతర ఫార్మాస్యూటికల్ సిబ్బంది ఉన్నట్లు అంచనా వేసింది. ఆరోగ్య కరమైన జీవనానికి సలహా ఇవ్వడం, వ్యాధిని నివారించడానికి టీకాలు వేయడం మందులు సరిగ్గా తీసుకునేలా చూడడం, తద్వారా వ్యాధులను చక్కగా నయం చేయడం, జీవిత నాణ్యతను మెరుగు పరచడం, సురక్షితమైన మరియు సమర్థ వంతమైన మందులు మరియు వ్యాక్సిన్లను అభివృద్ధి చేయడం ద్వారా ఔషధ శాస్త్రవేత్తలు ప్రజల ఆరోగ్య పరిరక్షణకు చేస్తున్న సేవలు అమోఘం. జాతీయ ఫార్మాసిస్ట్ వారోత్సవం అంటే ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అందరూ ఫార్మాసిస్టుల సేవలను గుర్తించి, ఔషధ తయారీ నుండి, వలసిన వారికి పంపిణీ, మందులు వాడే విధానం వరకు, అసమాన, అమూల్య సేవలు అందిస్తున్న, వారి ప్రతిభావంత మైన పాత్రకు సముచిత గౌరవం ఇవ్వడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా గుర్తించాలి. ప్రధానంగా ప్రస్తుత పరిస్థితులలో కరోనా వైరస్ యొక్క వ్యాప్తిని ఆపడానికి ఫార్మసిస్టులు అవిశ్రాంతంగా కృషి వెల కట్టలేనిది. ప్రజలకు అవసరమైన మందులు అందుబాటులో ఉంచడం, పంపిణీ చేయడం, కుటుంబ సభ్యులకు దూరంగా, స్వార్థం మరిచి, మానవ సేవే పరమార్థంగా, ఈ క్లిష్ట సమయంలో ఫార్మసిస్టులు చేస్తున్న సేవలకు ప్రతి ఒక్కరూ ప్రోత్సాహం అందించి, కృతజ్ఞతలు ప్రకటించాల్సిన సమయం ఇది.

# సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం




**' ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో రేపటి నుండి ప్రతి రోజు, " నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుట కు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.com కు పంపవచ్చు...**

**-ఎడిటర్**

# గుబులు పుట్టిస్తున్న గల్ఫ్ కార్మిక అభ్యర్థులు

ఉన్న బీజేపీ, రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్, అధికారం కోసం అర్రులు చాస్తూ వేచి ఉన్న కాంగ్రెస్ పార్టీ లకు ఈ ఎన్నికల్లో 'గల్ఫ్ గండం' పొంచి ఉన్నది. 1980 దశకంలో ఢిల్లీ కేంద్రంగా గల్ఫ్ గురించి తనకు ఎదురైన చేదు అనుభవాలను మరిచిపోలేని కేసీఆర్ గల్ఫ్ కార్మికుల అంశంపై కోపం, పగ పెంచుకున్నట్లు ఆయన సమకాలికులు చెబుతుంటారు. గల్ఫ్ మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా ఇస్తానని మాట తప్పడం, గల్ఫ్ బోర్డు, ఎన్నారై పాలసీ అంశాన్ని మూలకు పడేయడం ఉత్తర తెలంగాణలో బీఆర్ఎస్ ను ఆత్మ రక్షణలోకి నెట్టేసింది. తమ అభ్యర్థులను ఎలాగైనా గట్టెక్కించేందుకు తప్పనిసరి పరిస్థితుల్లో ఇటీవలి డిచపల్లి సభలో తెల్ల రేషన్ కార్డుదారులకు ఇవ్వనున్న రూ.5 లక్షల బీమా పథకాన్ని గల్ఫ్ కార్మికులకు కూడా వర్తింపజేస్తామని కేసీఆర్ హామీ ఇచ్చారు. భారీగా విదేశీ మారక ద్రవ్యాన్ని పంపిస్తూ దేశ, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తున్న గల్ఫ్ కార్మికులు ప్రభుత్వాల నిర్లక్ష్యానికి నిరసనగా తమ గల్ఫ్ సంఘాల నేతలను ప్రత్యక్ష రాజకీయాల్లోకి దించారు. సిరిసిల్ల నుంచి గల్ఫ్ కార్మికుల అవగాహన వేదిక అధ్యక్షులు దొనికెని క్రిష్ణ ఇండిపెండెంట్ గా టీవీ రిమోట్ గుర్తుతో మంత్రి కేటీఆర్ తో తలపడుతున్నారు. నేతాజీ స్థాపించిన ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ టికెట్లపై సింహం గుర్తుతో నాలుగు నియోజకవర్గాల్లో గల్ఫ్ లీడర్స్ రంగంలో ఉన్నారు. గల్ఫ్ జెఏసి చైర్మన్ గుగ్గిల్ల రవిగౌడ్ (వేములవాడ), గల్ఫ్ కార్మికులు, చెరుకు రైతులు, బీడీ కార్మికుల ఉమ్మడి అభ్యర్థి చెన్నమనేని శ్రీనివాస్ రావు (కోరుట్ల), ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ అధ్యక్షులు స్వదేశ్ పరికిపండ్ల (నిర్మల్), గల్ఫ్ జెఏసి రాష్ట్ర కార్యదర్శి బూత్కూరి కాంత (ధర్మపురి) నుంచి పోటీలో ఉన్నారు.

### గల్ఫ్ నుంచి గ్రామాలకు కాల్స్

ఐదు స్థానాల్లో పోటీలో ఉన్న గల్ఫ్ సంఘాల నాయకులకు ఓటు వేసి గెలిపించాలని సౌదీ అరేబియా, యూఏఈ (దుబాయి), ఓమాన్ (మస్కట్), కువైట్, ఖతార్, బహరేన్ ఆరు అరబ్ దేశాలతో పాటు సింగపూర్, మలేసియా తదితర దేశాల నుంచి గ్రామాలలోని తమ కుటుంబ సభ్యులకు పెద్ద ఎత్తున వాట్సాప్, ఫేస్బుక్, ట్విట్టర్, జూమ్, బోటిమ్, ఐఎంఓ లాంటి యాప్ లతో ఆడియో, వీడియో కాల్స్ చేస్తున్నారు. రాజకీయ యుద్ధానికి స్మార్ట్ ఫోన్లు ఆయుధాలుగా మారాయి. గల్ఫ్ దేశాలలో నివసిస్తున్న వారు, గల్ఫ్ రిటనీలు కలిసి విలేజ్ డయాస్పోరా (గ్రామ ప్రవాసి) వాట్సప్ గ్రూపుల ద్వారా రాజకీయంగా సంఘటితమవుతున్నారు. వివిధ దేశాలలో నివసిస్తున్న వలస కార్మికులు ప్రత్యక్షంగా ఒకరినొకరు కలుసుకోవడం వీలు కానందున వాట్సాప్ గ్రూపులను రాజకీయ వేదికలుగా ఉపయోగించుకుంటున్నారు.

### గల్ఫ్ ఓటరు ఎవరి వైపు

గల్ఫ్ వలసలు అధికంగా ఉన్న ముధోల్, ఖానాపూర్ (ఎస్టీ), చొప్పదండి (ఎస్సీ), బాల్కొండ, ఆర్మూర్, జగిత్యాల, ఎల్లారెడ్డి, కామారెడ్డి, నిజామాబాద్ రూరల్ లతో పాటు గల్ఫ్ వలసలు ఒక మోస్తరుగా ఉన్న ఆదిలాబాద్, మంచిర్యాల, కరీంనగర్, హుజూరాబాద్, హుస్నాబాద్, మానకొండూరు (ఎస్సీ), నిజామాబాద్ అర్బన్, బోధన్, పెద్దపల్లి, దేవరకద్ర, మక్తల్, మెదక్, సిద్దిపేట, దుబ్బాక, నల్గొండ, మిర్యాలగూడ, భువనగిరి, పరిగి లలో గల్ఫ్ ఓటు బ్యాంకు ఎవరివైపు మొగ్గు చూపుతుంది అనే చర్చ నడుస్తోంది. ఈ నియోజకవర్గాల్లో గల్ఫ్ సంఘాల నాయకులు పోటీలో లేనందున, గల్ఫ్ సంఘాలు ఎలాంటి పిలుపు ఇస్తారో అని కాంగ్రెస్, బీజేపీ లు ఆసక్తిగా గమనిస్తున్నాయి. గల్ఫ్ సంక్షేమంపై ఇచ్చిన హామీలను నెరవేర్చని బీఆర్ఎస్ కు గల్ఫ్ కార్మికులు దూరమైనారు. రాష్ట్ర ప్రభుత్వంపై వ్యతిరేక ఓటు ఎటు మళ్లుతుంది, ఎవరిని వరిస్తుందో చూడాలి. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ కూడా గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి పెద్దగా చేసింది ఏమీ లేదు. తెలంగాణ ఎన్నికల ప్రణాళికలో గల్ఫ్ సంక్షేమానికి కృషి చేస్తామని బీజేపీ హామీ ఇచ్చింది. గల్ఫ్ బోర్డు ఏర్పాటు చేస్తామని, గల్ఫ్ మృతులకు రూ.5 లక్షల ఆర్థిక సాయం చేస్తామని కాంగ్రెస్ తన ఎన్నికల ప్రణాళికలో ప్రకటించింది. ఆయా నియోజక వర్గాలలో సంబంధిత అభ్యర్థులు సైతం గల్ఫ్ బాధితులకు న్యాయం చేకూరుస్తామని హామీల వర్షం కురిపిస్తున్నారు.

# కెసిఆర్ అహంకారానికి..ప్రజల ఆత్మగౌరవానికి మధ్య పోరు

## యువతకు జాబ్ క్యాలెండర్ ప్రకటించి ఆదుకుంటాం

## ప్రత్యేక ఇంటర్వ్యూలో పిసిసి చీఫ్ రేవంత్ వెల్లడి

హైదరాబాద్,నవంబరు 20 : ఈ ఎన్నికలకు తెలంగాణ ఆత్మగౌర వానికి, కెసిఆర్ అహంకారానికి జరుగుతున్న పోరాటమని తెలంగాణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ఏర్పడ్డ తరవాత కెసిఆర్‌కు రెండుసార్లు అధికారం కట్టబెడితే దొరహంకారంతో కెసిఆర్ తెలంగాణ ఆకాంక్షలను తుంగలో తొక్కారని, కుటుంబ పాలనకు తెరతీసారని అన్నారు. కాంగ్రెస్‌కు ఎన్నోసార్లు అవకావం ఇచ్చినా.ఏమీ చేయలేకపోయిందన్న కెసిఆర్ ఆరోపణలను ఆయన తిప్పికొట్టారు. ఎన్నికల సందర్భంగా ఆయన ఆర్‌ఎన్‌ఎ ప్రతినిధికి ఇచ్చిన ఇంటర్వ్యూలో కెసిఆర్ తీరును ఎండగట్టారు. కెసిఆర్‌కు మాత్రమే ప్రజలు రెండుసార్లు అవకాశం ఇచ్చారని, కాంగ్రెస్ ఎక్కడా ప్రత్యేక తెలంగాణలో గెలవలేద న్నారు. సోనియా తెలంగాణ ఇవ్వకుంటే కెసిఆర్ కుటుంబం ఎక్కడ ఉండే దని అన్నారు. ఎన్నికల సభల్లో కేసీఆర్ చేస్తున్న ఆరోపణలు చూస్తుంటే కాంగ్రెస్ విజయం ఖాయమైందని అన్నారు. కాంగ్రెస్ లక్ష్యంగా వారు చేస్తున్న ఆరోపణలు చూస్తుంటే ఓటమి భయం పట్టుకుందని ప్రజలు గుర్తించారని అన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించి 80 నుంచి 85 సీట్లతో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడనుందని ధీమా వ్యక్తం చేశా రు. హంగ్ ఏర్పడి సంకీర్ణ ప్రభుత్వం వస్తుందన్న చర్చను బీజేపీ, బీఆర్ఎస్ లేవదీస్తున్నాయని ఇదంతా వారి ఓటమిని సూచిస్తోందని అన్నా రు. ఏ సర్వేలు చూసినా కాంగ్రెసకు 40 నుంచి 45 శాతం మధ్యలో ఓట్లు వస్తున్నాయని తేలుతోందని, 80 నుంచి 85 సీట్లతో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడబోతోందని ధీమా వ్యక్తం చేశారు. నిజాం నిరంకుశ పాలన, సమైక్య పాలకుల ఆధిపత్యం, తెలంగాణ ఏర్పడిన తర్వాత జరిగిన పాలనా విధ్వం సంగా మూడు దశల్లో చూడవచ్చు. తెలంగాణ ఏర్పాటు తర్వాత కెసిఆర్ నిజాం నిరంకుశ పాలనను తలపిస్తున్నారని అన్నారు. సమైక్య పాలనలో లేని ఆధిపత్య ధోరణి కనబర్చడం ద్వారా నయా నియంతగా కెసిఆర్ అవతరించారని అన్నారు. దీనినే ప్రజలు జీర్ణించుకోవడం లేదని, అందుకే కెసిఆర్ ఓటమికే ప్రజలు ప్రాధాన్యం ఇస్తున్నారని అన్నారు. దీంతో స్వేచ్ఛ, సమానత్వం, సమాన అభివృద్ధి కోసం మరోసారి ఉద్యమించాల్సిన పరిస్థితి ఏర్పడిందని రేవంత్ అన్నారు..ఈ ఎన్నికల్లో ప్రజలు విస్పష్టమైన తీర్పు ఇవ్వబోతున్నారు. తెలంగాణలో అమలవుతున్న పథకాలు కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో అమలవు తున్నాయా అంటూ ప్రశ్నిస్తున్న కేసీఆర్‌కు ప్రజలు తగిన బుద్ధి చెప్పబోతున్నారని అన్నారు. కాంగ్రెస్ పాలిత ప్రాంతాల్లో ఎక్కడా నియంతలు లేరని ముందు గుర్తించాలన్నారు. రాష్ట్రంలో కేసీఆర్‌ను ఓడించాలన్న కసితో ఎస్సటీ,ఎస్టీ బీసీలు ఉన్నారు. వారి ఓట్లను చీల్చి కేసీఆర్‌కు సహకరించే వ్యూహంలో భాగంగానే బీసీని సీఎం చేస్తామంటూ బీజేపీ ప్రకటించింది. రాష్ట్రంలో ఆ పార్టీకి 110 సీట్లలో డిపాజిట్లు కూడా రావు. అటువంటి పార్టీ బీసీని సీఎం చేస్తామని ప్రకటించడం హాస్యాస్ప దంగా ఉందన్నారు. ధరణి వల్ల కాస్రా పహాణీల్లోని పేదలందరిపేర్లూ పోయి.. పాతకాలంలో నక్సలైట్ల ప్రభావంతో ఊరు వదిలి వెళ్లిపోయిన దొరలు కొత్తగా భూస్వాములుగా తయారయ్యారు. అందుకే ధరణి స్థానంలో భూమాత సాఫ్ట్‌వేర్‌ను తీసుకొస్తామని కాంగ్రెస్ ప్రకటించిందని అన్నారు. ధరణి పేరుతో భూ దోపిడీ జరిగింది. అందుకే ధరణిని రద్దు చేస్తామంటే కేసీఆర్‌కు ఎక్కడలేని ఆగ్రహం వస్తోందని అన్నారు. ధరణి లేకపోతే రైతుబంధు, రైతుబీమా, రుణాల రద్దు వంటివి ఉండవని అబద్ధాలు చెప్పి ప్రజల్ని నమ్మించాలని చూస్తున్నారని అన్నారు. ధరణి రాకముందు రైతుబంధు, రైతు బీమా, పంట రుణాల మాఫీ జరగలేదా అన్నది కెసిఆరే చెప్పాలన్నారు. ధరణి పేరుతో జరిగిన భూ దోపిడీపై సంపూర్ణ విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని అన్నారు. ఇకపోతే ఎస్సీ వర్గీకరణకు కేంద్రం తల్చుకుంటే 48 గంటల్లో ఆర్డినెన్సు ఇవ్వొచ్చు. వెంకయ్య నాయుడు కేంద్రమంత్రిగా ఉన్నప్పుడు ఇదే హైదరాబాద్‌లో మందకృష్ణ ఏర్పాటు చేసిన సభకు వచ్చి వంద రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేస్తామని ప్రకటించారు. కానీ, ఇంతవరకు జరిగిందేమీ లేదు. మాదిగ సామాజిక వర్గం ఓట్లు గంపగుత్తగా కాంగ్రెస్‌కు పడకుండా ఈ ఎత్తుగడ వేస్తున్నారు తప్ప వారికి వర్గీకరణపై ఏమాత్రం చిత్తశుద్ధి లేదున్నారు. కాంగ్రెస్ వస్తే కరెంటు ఉండదంటూ కేసీఆర్ దుష్ప్రచారం చేయడం చూస్తుంటే వారిలో ఎంతగా భయం ఆవరించి ఉందో అర్థం చేసుకోవచ్చారు. విద్యుత్ కొనుగోళ్లో ఉన్న అక్రమాలను మాత్రమే తాము అడ్డుకుంటామని, నిరంతర విద్యుత్‌ను కెసిఆర్ లాగా కాకుండా పక్కాగా అమలు చేస్తామన్నారు. కేసీఆర్ అవినీతిని ఆపితే ఏ సంక్షేమ పథకాన్నయినా అద్భుతంగా అమలు చేయవచ్చు. కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు అంచనాలను 200 శాతం పెంచారు. దీంట్లో 50 శాతం కేసీఆర్ కుటుంబం, కాంట్రాక్టర్ల చేతుల్లోకి వెళ్లింది. ఈ భారీ అవినీతిని ఆపితే, ఏకకాలంలో రూ.2 లక్షల రైతు రుణమాఫీ అమలు సాధ్యమేనని విశ్లేషించారు. ఇకపోతే కాంగ్రెస్ అధికారంలోకి రాగానే టీఎస్పీఎస్సీని ప్రక్షాళన చేస్తామని, యూపీఎస్సీ తరహాలో ఉద్యోగ ఖాళీలను భర్తీ చేస్తామని నిరుద్యోగులకు హామీ ఇచ్చారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఉద్యమకారుల కుటుంబాలను గుర్తించి ఆదుకుంటాం. దీనికోసమే ఒక కమిషన్‌ను ఏర్పాటు చేస్తామని రేవంత్ అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలకు నిరసన తెలిపే హక్కును రాజ్యాంగం ఇచ్చిందని, దాన్ని తాము గౌరవిస్తామని.. కేసీఆర్ పాలనలోలా తమ పాలనలో నిర్బంధాలు ఉండబోవన్నారు. తమ ఆరు గ్యారెంటీలు అసాధ్యమన్న కేసీఆర్.. వాటినే కొంత పెంచుతూ బీఆర్ఎస్ మేనిఫెస్టోలో పెట్టి తమ గ్యారెంటీలకు రాజ ముద్ర వేశారని చెప్పారు.కేసీఆర్ కుటుంబానికి తెలంగాణ అనేది బంగారు గుడ్డు పెట్టే బాతు మాత్రమేనని, ఇంతకాలం గుడ్డు తిని.. ఇప్పుడు బాతును తినాలని చూస్తున్నారని విమర్శించారు. అందుకే వారిని బహిష్కరించేం దుకు తెలంగాణ సమాజం సిద్ధమైందని రేవంత్‌రెడ్డి పేర్కొ న్నారు. అధికారం కోల్పోతున్నామనే సీఎం కేసీఆర్ ఆలోచన లేకుండా విచక్షణా రహితంగా మాట్లాడుతున్నారని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి మండి పడ్డారు. పదేళ్లుగా తెలంగాణ ప్రజలు కోరుకున్న స్వేచ్ఛ, సమానత్వం, సమాన అభివృద్ధి అందలేదని, అందుకే మరోసారి ఉద్యమించాల్సిన పరిస్థితి ఏర్పడిందని స్పష్టం చేశారు.

# రంగారెడ్డి జిల్లాలో విషాదం

## స్టేడియం కూలి ఇద్దరు మృతి

**హైదరాబాద్,నవంబర్20 :** రంగారెడ్డి జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. నిర్మాణంలో ఉన్న టేబుల్ టెన్నిస్ ఆడిటోరియం కూలింది. ఈ ఘటనలో అక్కడ పని చేస్తున్న ఇద్దరు కార్మికులు మృతి చెందారు. మరో 12 మంది శిథిలాల కింద చిక్కుకుపోయారు. ప్రత్యక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం.. రంగారెడ్డి జిల్లాలోని మొయినాబాద్ మండలం కనకమామిడి గ్రామ రెవెన్యూ పరిధిలో నిర్మాణంలో ఉన్న టేబుల్ టెన్నిస్ ఆడిటోరియం స్లాబ్ ఒక్కసారిగా కూలిపోయింది. దీంతో ఆ సమయంలో కూలి పని కోసం 14 మంది కూలీలు ఆ ప్రదేశంలో పని చేస్తున్నారు. ఆడిటోరియం కూలడంతో 11 మంది కూలీలు పరుగులు తీశారు.ఈ ఘటనలో ముగ్గురు వ్యక్తులు ఆడిటోరియం శిథిలాల్లో చిక్కుకున్నారు. అందులో ఇద్దరు వ్యక్తులు మృతి చెందగా.. మరో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. మరో ఆరుగురికి స్వల్ప గాయాలయ్యాయి. మృతి చెందిన ఇద్దరిలో ఒక వ్యక్తి బిహార్?కు చెందిన బబ్లూగా స్థానికులు గుర్తించారు. మరో వ్యక్తి బంగాల్?కు చెందిన సునీల్?గా గుర్తించారు. ఈ ఘటనలో చిక్కుకున్న కూలీలు బిహార్? వాసులుగా స్థానికులు చెబు తున్నారు. ఈ ఘటనపై స్థానికులు పోలీసులకు సమాచారం అందిం చారు. వెంటనే వారు ప్రాంతాన్ని చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. డీఆర్ఎఫ్ బృందాలు టేబుల్ టెన్నిస్ ఆడిటోరియం దగ్గర సహాయక చర్యలు చేపట్టాయి. స్లాబ్ కూలిపోవడానికి గల కారణాలను పోలీసులు అన్వే షిస్తున్నారు. ఈ నెల 18 నుంచి 21 వరకు టేబుల్ టెన్నిస్ ఛాంపి యన్‌షిప్ జరగనుంది. దీని కోసమే ఈ ఆడిటోరియమ్ నిర్మిస్తున్నారు.

# అయోధ్య వేళ మరో దీపావళి

## తెలంగాణలో గెలిస్తే ఉచిత అయోధ్య దర్శన్

## జగిత్యాల, జనగామ సభల్యలో అమిత్ షా ప్రచారం

**జనగామ/జగిత్యాల,నవంబర్20 :** తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తే డిసెంబర్ 3న మరోసారి దీపావళి జరుగుతుందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా అన్నారు. జనవరిలో అయోధ్య రామ మందిరం ప్రారంభం అయ్యే సమయంలో మూడోసారి దీపావళి వస్తుందని అన్నారు. జగిత్యాల జిల్లా మెట్ పల్లిలో తెలంగాణ బీజేపీ నిర్వహించిన బహిరంగ సభకు అమిత్ షా హాజరై మాట్లాడారు. అంతకుముందు జనగామ జిల్లా కేంద్రంలో కూడా అమిత్ షా మాట్లాడారు. స్థానిక ప్రెస్టన్ మైదానంలో జరిగిన సభలో జరిగిన బీజేపీ విజయ సంకల్ప సభలో అమిత్ షా మాట్లాడుతూ.. అసదుద్దీన్ ఓవైసీ, ఇతర నాయకులకు భయపడి కేసీఆర్ సెప్టెంబర్ 17 విమోచన దినోత్సవాన్ని విస్మరించారని ఆరోపించారు. తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడితే తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించి చూపిస్తామని చెప్పారు. బైరాన్ పల్లిలో రజాకార్ల చేతిలో అమరులైన వారికి నివాళులు అర్పిస్తున్నామని చెప్పారు. అక్కడ అమరుల కోసం స్మారక స్థూపాన్ని నిర్మిస్తామని చెప్పారు. గత ఎన్నికల్లో సీఎం కేసీఆర్ జనగామకు ఇచ్చిన పాలిటెక్నిక్ కాలేజీ హామీ నెరవేరనేలేదని అన్నారు. అప్పుడు ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే, ఇప్పుడు వచ్చిన బీఆర్ఎస్ అభ్యర్థి భూ కబ్జాలకు పాల్పడే వాళ్లేనని అమిత్ షా విమర్శించారు.

prajamantalau daily pages (21-11)_times of varha main (13-2).qxd 11/21/2023 2:19 AM Page 4



# బీఆర్ఎస్, బిజెపిలకు కాలం చెల్లిపోయింది

## రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీదే అధికారం

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వొడితల ప్రణవ్



**జమ్మికుంట నవంబర్ 20 (ప్రజామంటలు):** టిఆర్ఎస్, బిజెపిలకు కాలం చెల్లిపోయిందనీ, ఆ నాయకుల మాయ మాటలు నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఒడితల ప్రణవ్ అన్నారు. సోమవారం మండలంలోని దేశాయిపల్లి గ్రామంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందని, వచ్చిన వెంటనే హామీల వెలుగు కృషి చేస్తానని మాట ఇచ్చారు. పేద పేద ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ పెద్దపీట వేస్తుందని తెలిపారు. ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి కృషి చేస్తామని తెలిపారు. ఆరు గ్యారంటీలు నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరికి అందే వరకు నిర్విరామంగా పనిచేస్తానని హామీ ఇచ్చారు. పార్టీ లో చేరిన వారిలో మాజీ ఉపసర్పంచ్ మంద రాజిరెడ్డి, పురం శెట్టి శంకరయ్య, బుడిగ జంగం మండల అధ్యక్షులు తూర్పాటి కనకయ్య, కొయ్యడ రాములు, కనకం రామయ్య, గోస్కుల అరవింద్, ఆరేపల్లి సదయ్యలతో పాటు సుమారు 150 మందిపైగా కార్యకర్తలు పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఒడితల ప్రణవ్ కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన రెడ్డి సంఘం నాయకులు. అగ్రవర్ణాల్లో వెనుకబడిన వారికోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని ప్రకటించడం పట్ల రెడ్డి సంఘం రాష్ట్ర నాయకులు నల్ల కొండాల్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు జున్నోతుల రాజిరెడ్డి, మండల నాయకులు పత్తి సమ్మిరెడ్డి లు టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# చేసిందే చెబుతున్నం, చెప్పింది చేసి చూపిస్తం..

## ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి డా. సంజయ్ కుమార్



**జగిత్యాల నవంబర్ 20 (ప్రజామంటలు):** జగిత్యాల రూరల్ మండలంలోని కల్లెడ, సోమన్‌ఫెల్లి, సంఘంపెల్లి, హబ్సీపూర్, తక్కల్లపెల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ జగిత్యాల ఎమ్మెల్యే అభ్యర్థి డా. సంజయ్‌కుమార్ సోమవారం కార్నర్ మీటింగ్‌లు నిర్వహించి బీఆర్ఎస్ పాలనలో చేసిన అభివృద్ధి పనులు, అందించిన సంక్షేమ కార్యక్రామల గురించి వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి రెండో సారి భారీ మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామాల్లో నిర్వహించిన కార్నరల్ మీటింగ్‌లలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.... బీఆర్ఎస్ ప్రభుత్వం ఎప్పుడూ పేదల పక్షానే ఉంది. పెంచిన పెన్షన్‌లు, కళ్యాణలక్ష్మీ, ఒంటరి మహిళలు, బీడీ కార్మిలకు పెన్షన్‌లు, బడుల్లో సన్నబియ్యంతో మద్యాహ్న భోజనం వంటి పథకాలే బీఆర్ఎస్ పేదల పక్షపాతి అని రుజువు చేస్తున్నాయి. 60 ఏండ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్, 40ఏండ్ల నుండి ఉన్న జీవన్‌రెడ్డి పేదల గురించి ఎందుకు ఆలోచించలేదు...పేదింటి ఆడబిడ్డల పెండ్లికి ఆర్థిక సహాయం చేయాలనే ఆలోచన ఎందుకు రాలేదు. మేం పదేండ్ల నుండి కళ్యాణలక్ష్మీ అమలు పరుస్తుంటే మీకు ఇప్పుడు యాదికచ్చిందా. ఇన్నేండ్లేంచేసింర్రని ప్రశ్నించారు. ఏ దిక్కులేని ఒంటరి మహిళలకు రూ. 2 వేల పించన్ ఇస్తున్నామని, గతంలో వీరిని ఎవరూ పట్టించుకోలేదన్నారు. ఎవరూ అడుగకున్నా రైతుబంధు, రైతుబీమా, కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. పెన్షన్ రాని మహిళలందరికి సౌభాగ్యలక్ష్మీ పథకం ద్వారా పెన్షన్ అందిస్తామని, ఎటువంటి ఆధారం లేని వారికి కేసీఆర్ బీమా పేరుతో రూ. 5లక్షల బీమాను అందిస్తామన్నారు. గుట్రాజ్‌పెల్లి నుండి గొల్లపెల్లి వరకు రోడ్డు వేయించాము, బ్రిడ్జిని నిర్మించాము. గతంలో కరంటు ఎట్లుండెనో అందరు గుర్తుంచుకోవాలి,కరంటు కష్టాలు మల్లా రావద్దంటే బీఆర్ఎస్నే గెలిపించాలి. జగిత్యాల నియోజకవర్గంలో అన్ని గ్రామాలను, అన్ని వర్గాలను అభివృద్ధి చేశాము.మేము ఉత్త విషయాలు చెబుతలేము, చేసిన పనులు కండ్ల ముందే కనపడుతున్నాయి, చేసిందే చెబుతున్నం, చెప్పింది చేసి చూపిస్తం అన్నారు ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో నాయకులు దామోదర్ రావు, ఎల్లారెడ్డి, సందీప్ రావు, దావ సురేష్, బాల ముకుందం, రవీందర్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రాయికల్ మండలంలో బిజెపి ప్రచారం



**రాయికల్ నవంబర్ 20 (ప్రజామంటలు):** రాయికల్ మండలం రామోజీ పేట, భూపతిపూర్ మరియు, మూటపెల్లి, ఒడ్డెర కాలనీ గ్రామంలో గడపగడపకు బిజెపి కార్యక్రమంలో భాగంగా అసెంబ్లీ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి మరియు సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ కమలం పువ్వు గుర్తుకు ఓటేసి గెలిపించాల్సిందిగా అభ్యర్థించిన జగిత్యాల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డా. బోగ శ్రావణి. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అన్నవేని వేణు,ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, సింగిల్ విండో చెర్మెన్ ఏనుగు ముత్యం రెడ్డి,కిషన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లక్ష్మి నారాయణ, గ్రామ శాఖ అధ్యక్షుడు సంకోజి శేఖర్, గ్రామ నాయకులు ఇలాటి రమేష్, నూతుల లక్ష్మి నారాయణ రెడ్డి, మహేష్, వెంకటేష్, జెలెందర్, బుడిమే అనిల్, మసిద్ రాజేష్, మర్యాద సత్యనారాయణ, మధు రాజేష్, మనోహర్, హరీష్, అజయ్,శేషి, మహేష్, సంజయ్, స్వామి, వినయ్, అభి, శ్రీశాంత్, లక్ష్మి నర్సయ్య, రాజారెడ్డి, రాజలింగం, చంద్రశేఖర్, గణేష్, వెంకటేష్, మురళి, పవన్, వార్డ్ మెంబర్స్ సునీత, లావణ్య, నాయకులు కార్యకర్తలు నాయకులు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

# మావోయిస్ట్ ప్రభావిత ప్రాంతాల్లో పరిశీలకుల పర్యటన



**భూపాలపల్లి ప్రతినిది నవంబర్ 20 (ప్రజామంటలు):** ఎన్నికల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లు లేకుండా, పకడ్బందీ చర్యలు తీసుకోవాలని భూపాలపల్లి అసెంబ్లీ ఎన్నికల జనరల్, పోలీసు పరిశీలకులు అభయ్ నందన్ అభిస్తే, అమిత్ కుమార్ అన్నారు. సోమవారం భూపాలపల్లి నియోజకవర్గ పరిధిలోని మావోయిస్ట్ ప్రభావిత పోలింగ్ స్టేషన్లయిన దూదేకులపల్లి, అజంనగర్, దిక్షకుంట, నందిగామ, ప%శీ%బాపూర్, రాంపూర్, గోళ్ళబుద్దారంలో ఎన్నికల పరిశీలకులు పర్యటించి, పోలింగ్ స్టే షన్లలో మౌలిక సదుపాయాలు పరిశీలించి, ఓటర్లతో మాట్లాడారు. శాంతియుత వాతావరణంలో ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకొవాలని అన్నారు. మావోయిస్టు ప్రభావిత కేంద్రాలపై నిఘా ఉం చాలని పోలీసులకు సూచించారు. అలాగే ఎన్నికల కోడ్ ఉల్లంఘనకు పాల్పడితే తగిన చర్యలు తీసుకోవా లని అధికారులను ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన అన్ని వసతులు కల్పించాలని, ర్యాంపులు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. పోలింగ్ ప్రక్రియకు అవసరమైన పనులను ముందస్తుగా ప్రణాళికతో పూర్తి చేయాలన్నారు. ఎన్నికల్లో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో, సమిష్టిగా పని చేసి స్వేచ్ఛాయుత పారదర్శకంగా ఎ న్నికలు జరిగేలా సమర్ధవంతంగా పని చేయాలని అభయ్ నందన్ అబిస్తే, అమిత్ కుమార్, పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో భూపాలపల్లి సి.ఐ. రామ్ నర్సింహారెడ్డి, ఎమ్మార్వో శ్రీనివాస్, ఎస్ఐ సంధ్యారాణి, పాల్గొన్నారు.

# ఎరుకల ప్రజా సమితి మండల అధ్యక్షులుగా పల్లకొండ సమ్మయ్య నియామకం



**జమ్మికుంట నవంబర్ 20 (ప్రజామంటలు):** తెలంగాణ ఎరుకల ప్రజా సమితి కరీంనగర్ సంఘ కార్యాలయంలో జమ్మికుంట మండల కమిటీ సమావేశం ఆదివారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ ఎరుకల ప్రజా సమితి రాష్ట్ర అధ్యక్షులు కేమసారం తిరుపతి విచ్చేసి మాట్లాడుతూ..... తెలంగాణ ఎరుకల ప్రజా సమితి బలోపేతం కోసం నిరంతరం కృషిచేసి ఎరుకల జాతి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలియపరిచారు. సంఘ సభ్యులు నిరంతరం ఉద్యమించాలని జాతి ప్రయోజనాల కోసం ఉద్యమించాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ సందర్భంగా జమ్మికుంట మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్షుడిగా పాలకొండ సమ్మయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ గా కుర్ర ఎల్ల స్వామి, ప్రధాన కార్యదర్శిగా పాలకొండ అశోక్, ఉపాధ్యక్షులుగా దుగ్యాల రాజయ్య, కుర్ర తిరుపతి, సహాయ కార్యదర్శిగా దుగ్యాల గంగయ్య, కుర్ర కుమారస్వామి, దుగ్యాల ఎల్లయ్య ను ఏకగ్రీవ ఎన్నిక చేసి వారికి నియామక పత్రాలు రాష్ట్ర అధ్యక్షులు అందజేయడం జరిగింది. నూతనంగా ఎన్నికైన వారు మాట్లాడుతూ.... తెలంగాణ ఎరుకల ప్రజా సమితి జమ్మికుంట మండల వ్యాప్తంగా నిరంతరం కృషి చేస్తామని వారు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎరుకల ప్రజా సమితి రాష్ట్ర నాయకులు ఉండాడి వెంకటేష్ జిల్లా నాయకులు బిజిలి శ్రీను, మొగిలి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# బోథ్ నియోజకవర్గ యువత భవిష్యత్తుకు నాది బాధ్యత



**బోథ్ నవంబర్ 20 (ప్రజామంటలు):** సిరికొండ మండల కేంద్రంలో ఇంటింటా ప్రచారంలో పాల్గొన్న బోథ్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్ మాట్లాడుతూ.... నన్ను ఒక్కసారి ఆదరించి ఆశీర్వదించండి సిరికొండ మండలన్నీ ఒక ఆదర్శ మండలంగా తీర్చిదిద్దుతా. చిన్ మన్ ప్రాజెక్టును మళ్ళీ రీడిజన్ చేపించి సిరికొండ మండలాన్ని సస్యశ్యామలం చేస్తా. ప్రతి ఇంటికి తాగునీరు ప్రతి ఎకరాకు సాగునీరు అందించే రైతులకు 24 గంటల ఉచిత అందిస్తున్న ఏకైక రాష్ట్రం మన తెలంగాణ రాష్ట్రం ఏకైక ముఖ్యమంత్రి మన కెసీఆర్. అదేవిధంగా యావత్ దేశంలోనే రైతులకు పెట్టుబడి సాయం అందిస్తున్న ఏకైక రాష్ట్రం మన తెలంగాణ రాష్ట్రం ఏకైక ముఖ్యమంత్రి మన కెసీఆర్. మీరు నన్ను ఆశీర్వదించి అసెంబ్లీకీ పంపిస్తే ఇచ్చోడ నుండి ఇంద్రవెల్లి వరకు డబుల్ రోడ్డు చేస్తాను అని అన్నారు. ఈ కార్యక్రమంలోమండల బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మీ ఇంటి బిడ్డను ఒక్కసారి అవకాశం ఇవ్వండి

## వేములవాడ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆది శ్రీనివాస్



**కోరుట్ల /కథలా పూర్ నవంబర్ 20 (ప్రజామంటలు):** దుంపేట గ్రామానికి చెందిన 30 మంది యువకులు కాంగ్రెస్ పార్టీ లో చేరిక. రైతులను నిలువుదోపిడీ చేస్తున్న కేసీఆర్ కు బుద్ధి చెబుధాం అని వేములవాడ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆది శ్రీనివాస్ అన్నారు.. సోమవారం కథలపూర్ మండలంలోని దుంపేట, దూలూరు, బొమ్మేన, తక్కలపల్లి గ్రామాల్లో వేములవాడ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆది శ్రీనివాస్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వారికి గ్రామ ప్రజలు ఘనస్వాగతం పలికారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... గత 30 సంవత్సరాలుగా మీ మధ్య ఉన్న మీ ఇంటి బిడ్డగా వస్తున్నాని ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు. నీళ్ళ, నిధులు, నియామకాల కోసం పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో కేసీఆర్ సరైన ఇంజనీరింగ్ ప్రణాళిక లేకుండా మేడిగడ్డ ప్రాజెక్టు,అన్నారం ప్రాజెక్టులను, నాణ్యత లేకుండా నిర్మాణం చేసి ప్రాజెక్టుల పేరుతో ఐదు లక్షల కోట్లు అప్పు తెచ్చరాని తెచ్చిన అప్పుతో కేసీఆర్ బాగుపడ్డాడు కానీ అనాతి కాలంలోనే ప్రాజెక్టులు కింగిపోయినాయని ఎద్దేవా చేశారు. వరద కాలువ ద్వారా ఇక్కడి ప్రాంతన్నీ సస్యశ్యామలం చేశామన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో భూముల అమ్మకానికి వెనకడుగు వేస్తే నేడు స్వరాష్ట్రంలో విచ్చల విడిగా భూముల అమ్మకానికి పెడుతున్నారని అన్నారు. బిఆర్ఎస్ ను మళ్ళీ నమ్మితే మన ఊర్లలోని భూముల కూడా అమ్ముతారని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని అన్నారు. గత నాలుగు సార్లు ఓడిపోయిన ఎక్కడ వెనకడుగు వేయకుండా మీలో ఒక్కడిగా ఉన్నానని అన్నారు. కానీ ఇతర పార్టీల మూడు నెలల ముందు వచ్చి డబ్బు సంచులతో మీ ఓట్లు కొనాలని చూస్తున్నారని కానీ ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. వాళ్ళు డబ్బులను నమ్ముకుంటే నేను మిమ్మల్ని నమ్ముకున్నాను. ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు.

# బీఆర్ఎస్, బీజేపీలకు భారీ షాక్

## కాంగ్రెస్ పార్టీలో చేరిన వీణవంక మండల నాయకులు



**జమ్మికుంట నవంబర్ 20 (ప్రజామంటలు):** వీణవంక మండలం దేశాయిపల్లి గ్రామంలో మాజీ మార్కెట్ చైర్మన్ తుమ్మేటీ సమ్మిరెడ్డి ఆద్వర్యంలో బిజెపి బి ఆర్ఎస్ కు చెందిన మాజీ ఉపసర్పంచ్ లు పలువురు నాయకులు హుజురాబాద్ కాంగ్రెస్ నియోజకవర్గ అభ్యర్థి వొడితల ప్రణవ్ బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో మాజీ మార్కెట్ డైరెక్టర్ నల్లా కొండల్ రెడ్డి, రెడ్డి సంఘం నాయకులు రాజిరెడ్డి, పురంశెట్టి శంకరయ్యలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో శ్యాంసుందర్ రెడ్డి, సాహెబ్ హుస్సేన్, కర్ర భగవాన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అర్వపెల్లిలో మాజీమంత్రి రాజేశం గౌడ్ ప్రచారం

**జగిత్యాల/ సారంగాపూర్ నవంబర్ 20 (ప్రజామంటలు):** సారంగాపూర్ మండల అర్వపెల్లిలో ఇంటింటికి తిరిగి జగిత్యాల్ నియోజకవర్గ ఇన్చార్జ్ జి. రాజేశం గౌడ్ ఎస్సీ కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ తాను 1986-87 లో గృహ నిర్మాణ శాఖ మంత్రిగా పనిచేస్తున్నప్పుడు ఇక్కడ గృహాలను మంజూరు చేసాను. ఇప్పుడు కూడా గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని జగిత్యాల్ నియోజకవర్గ ఎమ్మెల్యే "డాక్టర్ సంజయ్" ని గెలిపించాలని ప్రజలను కోరుతూ మేనిఫెస్టో కరపత్రాలను పంచుతూ ఎన్నికల ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ సర్పంచ్ కొండ ప్రభాకర్, రవీందర్ రెడ్డి ఉమ్మడి కరీంనగర్ మాజీ ఉపాధ్యక్షులు, సురేందర్ ఎంపీటీసీ, ప్రసాద్ యూత్ మాజీ అధ్యక్షులు, కిషన్, మల్లేష్, మాజీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# దూదేకుల కులస్తుల డిమాండ్స్ నెరవేర్చే వారికే మా మద్దతు

## దూదేకుల నూరు భాషా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అంకుష్




**జమ్మికుంట నవంబర్ 20 (ప్రజామంటలు):** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి జారా ఫంక్షన్ హాల్ లో సోమవారం జరిగిన దూదేకుల నూర్ భాషా హుజురాబాద్ నియోజకవర్గ కమిటీ సభ్యుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా దూదేకుల నూరు భాష సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అంకుస్ మాట్లాడుతూ తెలంగాణ వచ్చి పది సంవత్సరాలు పూర్తయినప్పటికీ ఇప్పటివరకు మా దూదేకుల కులస్తులకు ఎటువంటి లబ్ది చేకూరలేదని, మా కులస్తులు బీదరికంలో పరుపులు చేసుకుంటూ, బ్యాండ్ వాయించుకుంటూ జీవిస్తున్నారని, మా కులస్తులకు ప్రభుత్వపరంగా ఎటువంటి గుర్తింపు లేదని ఇప్పటికైనా మా దూదేకుల కులస్తులకి డబుల్ బెడ్ రూమ్ఇండ్లు,మైనారిటీ బంధు, గృహలక్ష్మి, బ్యాండ్ వాయించే కళాకారులకి పెన్షన్, ఇస్తామని ఇప్పుడు ఎన్నికల్లో పోటీ చేస్తున్న అన్ని రాజకీయ పార్టీల అభ్యర్థులు ఎవరైతే హామీ ఇస్తారో వారికే మా మద్దతు ఉంటుందని, హుజురాబాద్ నియోజకవర్గంలో మా కులస్తుల ఓట్లు ఐదు వేలు ఉన్నాయని మా డిమాండ్స్ నెరవేర్చే వారికే పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నూర్ భాషా దూదేకుల జమ్మికుంట మండల అధ్యక్షుడు బందేఅలి, మాచనపల్లి మసీద్ కమిటీ అధ్యక్షులు మహమ్మద్ రఫీ, మడిపల్లి మజీద్ కమిటీ ఉపాధ్యక్షుడు మహమ్మద్ రియాజ్, ధర్మారం అంకుషావలి, బాబు మియా, మోహినొద్దీన్ , ధర్మారం మజీద్ కమిటీ ప్రధాన కార్యదర్శి రఫీ, రియాజ్, మహముద్ పాషా, గౌసోద్దీన్, అజ్జు భాయ్, ఫయాజ్,దస్తగిరి, ఫారూఖ్, దౌలత్ పాషా మహమ్మద్ హుస్సేన్ (బీఎస్ఎన్ఎల్ ) మడిపల్లి మజీద్ కమిటీ కోశాధికారి రహమాన్, రంజాన్ తదితరులు పాల్గొన్నారు.

prajamantalau daily pages (21-11)_times of varha main (13-2).qxd 11/21/2023 2:19 AM Page 5



# కరీంనగర్‌లో చేల్లని రూపాయి.. ఇక్కడ చెల్లుతుందా..!?

## జడ్పీ చైర్మన్ డా. మారేపల్లి




**ఎల్కతుర్తి నవంబర్ 20 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ ఆఫీసులో ప్రెస్ మీట్ సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన హనుమకొండ జిల్లా పరిషత్ చైర్మన్ డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్, ఎంపీపీ మేకల స్వప్న. ఎల్కతుర్తి మండల పార్టీ అధ్యక్షులు గోడిశాల సమ్మయ్య గౌడ్ అధ్యక్షతన ప్రెస్ మీట్ కార్యక్రమం నిర్వహించిన హనుమకొండ జడ్పీ చైర్మన్ సుధీర్ కుమార్ మాట్లాడుతూ తీన్మార్ మల్లయ్య కు హుస్నాబాద్ గురించి తెలవదు ఈ ప్రాంతం గురించి మాట్లాడే నైతిక హక్కు లేదు కాంగ్రెస్ పార్టీ 55 సంవత్సరాలు పాలించింది ఇక్కడ ఏమీ అభివృద్ధి చేయలేదు దామెరలో ఒకప్పుడు 1000 ఎకరాలు పంట పండేవి కాదు ఇప్పుడు 5 వేల ఎకరాల పంటలు పండిస్తున్నారు. సొసైటీ ద్వారా 20000 క్వింటాల వడ్లు కొనుగోలు చేయడం జరిగింది. సతీష్ కుమార్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తూ ఉంటే చూసి ఓర్వలేని కరీంనగర్ లో చేల్లని రూపాయి ఇక్కడి అభివృద్ధిని చూసి ఓర్వలేక పూటకో పార్టీ మారే మల్లయ్యతో ఎన్ని మాటలు మాట్లాడించిన ఇక్కడి ప్రజలు నమ్మరు. సతీష్ బాబు గెలుపు తథ్యం కొందరు ఈ రాష్ట్రాన్ని కొల్లగొట్టేటోళ్లు కొంతమంది గుట్టలను కొల్లగొట్టేటోళ్లు కొంతమంది ఇక్కడున్న సొసైటీని కొల్లగొట్టేటోళ్లు కొంతమంది. తెలంగాణ కోసం కొట్లాడిండు అని చెప్పుకుంటున్నారు. పేప్పర్ స్ప్రే కొట్టిన వ్యక్తి కాంగ్రెస్ పార్టీ వ్యక్తి కాదా? మరి మీకు మీరే కొట్టుకుంటే మీ డ్రామాలను ఎవరు నమ్ముతారు? ఎన్నికల రిజల్ట్ వచ్చిన తర్వాత తీన్మార్ మల్లయ్య నిజా నిజాలు తెలుసుకుని చెంపలు వేసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్, వైస్ ఎంపీపీ తంగెడ నగేష్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు బూరుగుల రామారావు, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు కడారి రాజు, రైల్వే బోర్డు సభ్యులు యేల్తూరీ స్వామి, రైతుబంధు సమితి మండల అధ్యక్షులు పోరెడ్డి రవీందర్ రెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ మునిగడప శేషగిరి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తంగెడ మహేందర్, రాష్ట్ర నాయకులు గోల్లె మహేందర్, బిఆర్ఎస్వి నియోజకవర్గ ఉపాధ్యక్షులు గోడిశల వినయ్ గౌడ్, యూత్ అధ్యక్షులు మహిపాల్ రెడ్డి, బిఆర్ఎస్వి అధ్యక్షులు గోలి అఖిల్ పటేల్ సోషల్ మీడియా అధ్యక్షులు గుండేటి సతీష్, జాగృతి అధ్యక్షులు గోడిశాల విక్రమ్ గౌడ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు సాతూరి శంకర్, ఒడితల యువసేన అధ్యక్షులు చిట్టి గౌడ్, సీనియర్ నాయకులు పిట్టల మహేందర్, రాజేశ్వరరావు, ప్రసాద్, దేవేందర్ రావు, సూరయ్య జంగం రాజు, వెంకన్న, శివాజీ, వెంకటేష్ యాదవ్, రాజ్ కుమార్, యూత్ నాయకులు, శ్రీకాంత్, యాదవ్, కార్తీక్, ఆర్కే శ్రవణ్, నరేష్, సన్నీ, నరేందర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## అదనపు ఈ.వి.ఎం. యంత్రాల ఎఫ్.ఎల్.సి నిర్వహణ : జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా



**భూపాలపల్లి ప్రతినిధి నవంబర్ 20 (ప్రజామంటలు):** జిల్లాకు అదనంగా కేటాయించిన ఈ.వి.ఎం. యంత్రాలను ఎఫ్ ఎల్.సి. (ఫస్ట్ లెవల్ చెకింగ్) ఈసీఐఎల్ ఇంజనీర్ల ఆధ్వర్యంలో పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. సోమవారం రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈవీఎం గోదాం కేంద్రం వద్ద అదనపు ఈవీఎం మిషన్ల ఫస్ట్ లెవెల్ చెకింగ్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈవీఎంత్రాలపై ఎటువంటి అనుమానాలకు తావు లేకుండా ప్రక్రియ జరుగుతుందని, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పారద ర్శకంగా ఈవిఎం యంత్రాల ఫస్ట్ లెవెల్ చెకింగ్ నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈవీఎం ఫస్ట్ లెవెల్ చెకింగ్ ముగిసిన తర్వాత 1000 ఓట్లతో మాక్ పోలింగ్ నిర్వహిస్తామని, అప్పుడు కంట్రోల్ యూనిట్ లో వచ్చిన ఓటు వివరాలు వివి పాట్ స్లిప్పుల వివరాలను చెక్ చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెం కటేశ్వర్లు, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, అర్.ఓ. రమాదేవి సంబంధిత అధికారులు వివిధ రాజకీయ పార్టీలు ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మార్పు కోసం ఒక్కసారి ఆలోచించండి

### ధర్మపురిలో వినూతనంగా ప్రచారం చేస్తున్న స్వతంత్ర అభ్యర్థి మోతె నరేష్

( రామకిష్టయ్య సంగన భట్ల )





**ధర్మపురి నవంబర్ 20 (ప్రజామంటలు):** డబ్బుకు, మధ్యానికి అమ్ముడు పోకుండా నిజాయితీగా ఉండే వ్యక్తిని ధర్మపురి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరుతూ ధర్మపురి శాసనసభ స్థాన స్వతంత్ర అభ్యర్థి మోతె నరేష్ ప్రచారం చేస్తూ ఆకట్టుకుంటున్నారు. రూ. 500 కు 1000 కి బీరు, బిర్యానీకి బానిసలు అవుతే ఐదు సంవత్సరాలు, వాళ్ల కింద మనం బానిసలుగా బతకడమే అవుతుందని, మన పిల్లలకు విద్య, వైద్యం, ఉపాధి కావాలంటే మన ధర్మపురి నియోజకవర్గ అభివృద్ధి కావాలంటే నిజాయితీ గల వ్యక్తిని గెలిపించాలని కోరుతున్నానని వివరిస్తున్నారు. ప్రతి మండలానికి ఇంటర్ కాలేజీ, డిగ్రీ కాలేజీ, ధర్మపు రిని రెవెన్యూ డివిజన్ చేస్తామని, ధర్మపురిలో బస్ డిపో ఏర్పాటు చేస్తామని, ధర్మపురి పట్టణంలో తాగునీటి సమస్య పరిష్కరిస్తామని, వరి పండించిన తర్వాత ఐకెపి సెంటర్లో ఐదు నుండి పది కిలోలు కట్ చేయకుండా రైతులకి అండగా నిలిచి ప్రజల పక్షాన పోరాటం చేస్తామని, ధర్మపురి ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల సమస్యలు పరిష్కరిస్తామని హామీల వర్షం కురిపిస్తున్నారు. ధర్మపురి నియోజకవర్గంలో అక్క, చెల్లెలను, అన్నాదమ్ములను ప్రతి ఒక్కరూ రోడ్ రోలర్ గుర్తుకి ఓటేసి ఎమ్మెల్యేగా గెలిపించాలని విచిత్ర వేషధారణతో వినూత్న రీతిలో ప్రచారం నిర్వహించారు.

## స్కై ఫౌండేషన్ ప్రపంచ బాలల దినోత్సవ వేడుకలు



**పద్మారావు నగర్ నవంబర్ 20 (ప్రజామంటలు):** రోడ్ల పక్కన జీవనం సాగిస్తున్న వలస కార్మికుల కుటుంబాల చిన్నారులు, అంగన్వాడీ కేంద్రంలో స్కై ఫౌండేషన్ వారు చిన్నారులతో కలసి ప్రపంచ బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాము. చిన్నారులు ఇష్టపడే వివిధ రకాల ఆహార పదార్థాలను అందించారు. బాల్యంలో అందాల్సిన విద్య, ఆహారం, వైద్యం నేడు దూరమవుతుంది. వలస కార్మికుల కుటుంబాలకు పోషణ తక్కువ అవడం వలన ఆ కుటుంబాలలోని చిన్నారుల జీవనవిధానం చిన్నాభిన్నమవుతూ విలువైన బాల్యాన్ని నష్టపోతున్నారు. ప్రభుత్వం ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించి ఈ వలస కుటుంబాల పిల్లలను పాఠశాలలో చేర్చి, వైద్యం ఆహారం అందించే ప్రణాళిలను తీసుకురావలసిన ఆవశ్యత ఉంది. ఈ చిన్నారుల బాల్యాన్ని జాగ్రత్తగా సరిద్దిద్దకపోతే నేటి బాలలే రేపటి సంఘవిద్రోక శక్తులుగా మారే అవకాశం ఉంది. భవిష్యత్తు తరాలు బాగుండాలంటే నేటి బాలలను తీర్చిదిద్దే అవసరం ఎంతైనా ఉంది. ఈ కార్యక్రమములో ప్రెసిడెంట్ డాక్టర్. వై. సంజీవ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఓ. పావని పాల్గొన్నారు.



జగిత్యాల రూరల్ మండలం జాబితాపూర్, ధర్మారం గ్రామాలలో జగిత్యాల బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డా. సంజయ్ కుమార్ కు మద్దతుగా ఇంటింటా ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించిన జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత, ఎమ్మెల్యే సతీమణి రాధిక. పాల్గొన్న గ్రామ మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, ప్రజలు

## వెల్గటూర్‌లో గడపగడప కాంగ్రెస్ పార్టీ

### ప్రచారంలో దూసుకుపోతున్న కాంగ్రెస్ శ్రేణులు





**వెల్గటూర్ నవంబర్ 20 (ప్రజామంటలు):** వెల్గటూర్ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తాడిపర్తి శైలేందర్ రెడ్డి ఆధ్వర్యంలో గడప గడప కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చాక 6 గ్యారంటీల పథకాలను గడపగడపకు వివరిస్తూ గృహలక్ష్మి పథకం 2500, మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణం 500 కే వంట గ్యాస్ సిలిండర్,రైతు భరోసా కింద 15000, రైతు కూలీలకు పెట్టుబడి సాయం సంవత్సరానికి 12000 ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత కరెంటు, అలాగే వికలాంగులకు 6000 రూపాయల పింఛన్, విద్యార్థులకు 5 లక్షల ఉచిత విద్యా కార్డులు, రైతు పంటకు మద్దతు ధర వీటన్నింటినీ అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తామని అలాగే రైతు నష్టపోకుండా తరుగులేని వడ్లు కొంటామని కళ్యాణం చేసుకునే ప్రతి ఆడబిడ్డకి తులం బంగారంతో పాటు లక్ష 15 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేస్తామని ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు పూర్తి స్థాయిలో అమలు చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో వెల్గటూర్ మండల సర్పంచ్ మెరుగు మురళి గౌడ్, ఉప సర్పంచ్ గుండేటి సందీప్ రెడ్డి, జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గండ్ర శ్రీకాంత్ రావు, మండల స్థాయి నాయకులు మెరుగు నరేష్ గౌడ్, బందెల ఉదయ్ గౌడ్, గుమ్ముల వెంకటేష్, కొత్తపేట కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్, గడ్డం నరసయ్య, వేణు, సంతోష్ పాసిగామ సర్పంచ్, మండల స్థాయి నాయకులు, పార్టీ కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## చెల్మెడ లక్ష్మి నరసింహారావు కూతురు నివేదిక ఇంటిఇంటి ప్రచారం



**మేడిపల్లి నవంబర్ 20 (ప్రజామంటలు):** గోవిందారం గ్రామంలో వేములవాడ బిఆర్ఎస్ అభ్యర్థి చెల్మెడ లక్ష్మి నరసింహ రావు గెలుపు కోసం చెల్మెడ లక్ష్మి నరసింహ రావు కూతురు నివేదిక ఇంటిఇంటి ప్రచారం నిర్వహించడం జరిగింది. చెల్మెడ ను అధిక మెజారిటీ తో గెలిపించాలని ప్రజలను కోరడం జరిగింది. ఇందులో ఎంపీటీసీ నెల్లుట్ల పూర్ణిమ ప్రభాకర్, గ్రామశాఖ అధ్యక్షుడు ఈరవేణి గంగాధర్, ఫాక్స్ డైరెక్టర్ చీటి దిలీప్ రావు, ఏఎంసి డైరెక్టర్ లు తిరుమల్, గండ్ర సురేందర్ రావు, సురేష్, నరేష్, ప్రభాకర్, రాజు, జంగిలి రవి, సతీష్, మల్లేశం, మనోజ్, రవి, సత్యం, గణేష్, అశోక్, అశోక్ రావు, శంకర్, లచ్చయ్య, వెంకటేష్, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా ఆశీర్వాద యాత్రలో పాల్గొన్న మంత్రి కొప్పుల





**వెల్గటూర్ నవంబర్ 20 (ప్రజామంటలు):** ధర్మపురి నియోజకవర్గంలోని వెల్గటూర్ మండలంలో కప్పరావు పేట్, శాఖాపూర్, వెంకటాపూర్, స్థంభంపెల్లి గ్రామాలలో కొప్పుల ఈశ్వర్ ప్రజా ఆశీర్వాదయాత్ర నిర్వహించారు. ప్రజలు తమకు అనుకూలంగా ఉన్నారని తాము చేసిన అభివృద్ధి మర్చిపోలేదని ప్రభుత్వం అందించే పథకాలు ప్రతి ఇంటికి అందుతున్నాయని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీని నమ్మి ఓటేస్తే జరిగే అభివృద్ధి ఆగిపోతుందని ప్రజలకు సంక్షేమ పథకాలు అందకుండా పోతాయని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా కారు గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెల్గటూర్ మండల స్థాయి నాయకులు జూపాక కుమార్, పెద్దూరి భరత్, రంగు తిరుపతి, కొప్పుల విద్యాసాగర్, కొప్పుల సురేష్, మూగల సత్యం, గ్రామీణ, మండల స్థాయి నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా కార్తీక సోమవార వేడుకలు

రామ కిష్టయ్య సంగన భట్ల





**ధర్మపురి నవంబర్ 20 (ప్రజామంటలు):** కార్తీక మాసోత్సవ వేడుకల సందర్భంగా కార్తీక సోమవారం క్షేత్రానికి అధిక సంఖ్యలో భక్తులు చేరుకున్నారు. కార్తీక మాసాంతర్గత పర్వదిన సందర్భంగా ధర్మపురి క్షేత్రంలో భక్తుల రద్దీ అధికమైంది. కార్తీకమాసం అన్ని మాసములలో, అత్యంత పవిత్రమైనదిగా భావించ బడుతూ, ఈ మాసంలో చేయదగిన పుణ్య కార్యక్రమాలలో నదీ స్నానం, ఉపవాసం పురాణ పఠనం, శ్రవణం, దీపారాధనం, దీప దానం, తులసిమాల ధారణం, సాలగ్రామ పూజ, దైవ పూజ, వనభోజనం కాగా, ప్రధానంగా వీటిలో విశేష పుణ్య ఫలాలను ఇచ్చేది నదీ స్నానంగా భావించ బడుతున్న క్రమంలో ధర్మపురి క్షేత్రానికి కార్తీక స్నానాలు చివరి రోజులు కావస్తున్నందున భక్తుల సంఖ్య గణనీయంగా పెరుగుతున్నది.

### కార్తీక సోమవార ప్రత్యేకత:

కార్తీక సోమవారం పర్వదినానికి ప్రత్యేకత ఈ ఉంది. శివునికి కార్తీక సోమవారం అత్యంత ప్రియ కర మైన దినం. జాతికుల రహితంగా ఈరోజంతా ఉపవాసం ఉండి నదీ స్నానమాచరించి, శక్తికొద్దీ దాన ధర్మాలు చేసి, శివుని బిల్వ పత్రాలతో పూజించి, ఆభి షే షేకించి, అధమంగా రాత్రి నక్షత్ర దర్శన అనంతరం భజించి, భుజించి రాత్రంతా జాగరణ చేసి, పురాణ శ్రవణం గావించాలని పురాణాలు స్పష్ట పరుస్తున్నాయి. సోమవారం శివపూజ చేస్తే కైలాస ప్రాప్తి, విష్ణుపూజ గావిస్తే వైకుంఠ ప్రాప్తి కలగగలదని స్కంద పురాణం చెపుతున్నది. సోమవారం శివాలయాలలో ఆవునేయితో, కొబ్బరి నూనెతో, అవిసె నూనెతో, విప్పనూనెతో అధమంగా ఆముదంతో దీపాలు వెలిగించాలని శాస్త్ర వచనం. ఈ నేపథ్యంలోనే నదీస్నానం, దైవ దర్శనార్థం భక్తులు క్షేత్రానికి ఆరుచెంచారు. ఉదయాత్పూర్వం నుండే పవిత్ర గోదావరి నదిలో మంగళ స్నానాలు ఆచరించి, దైవ దర్శనార్థం దేవస్థానంలోని ప్రధానాలయాలకు తరలి వెళ్ళారు. వేకువ జామునే ఆలయాల అర్చకులు వేద మంత్రాలతో, మంగళ వాద్యాలతో పవిత్ర నదీ జలాలను తెచ్చి స్థానిక ఇలవేలుపులను అభిషేకించారు. ప్రధానాలయాలైన శ్రీయోగా నంద, ఉగ్ర లక్ష్మీ సమేత నారసింహ, శ్రీవేంకటేశ్వర, వేణుగోపాల, యమ ధర్మరాజు, ప్రసన్నాంజనేయ శ్రీదామ లింగేశ్వరాలయాలలో ఉదయం 5గంటల నుండి ప్రత్యేక అర్చనలు, పూజలు, అభిషేకాలు, కంకుమార్చనలు, నిత్య కళ్యాణాది కార్యక్రమాలను నిర్వహించగా, సాంప్రదాయాచరణా సక్తులైన భక్తులు పాల్గొన్నారు. మొక్కులు తీర్చు కున్నారు. దేవస్థానంలోని ఉసిరిక వృక్షం వద్ద కార్తీక దామోదరునికి ఈసందర్భంగా ప్రత్యేక పూజలొనరించారు. భక్తిపార్శ్యంతో ముత్తయిదువలు ఉసిరిక చెట్టుచుట్టూ సనాత అచార ప్రకారం ప్రదక్షిణలు గావించారు. ఉసిరికలను దానం చేసుకున్నారు. విష్ణు అర్పణకై వత్తుల దీపాలను వెలిగించారు. పవిత్ర గోదావరి నదీ జలాలలో రొప్పులలో వెలిగించిన కార్తీక దీపాలను వదిలి పెట్టారు. శ్రీరామలింగే శ్వర ఆలయంలో ప్రత్యేక చండి ప్రదక్షిణలు ఆచరించారు. పంచోపనిషత్ యుక్త వేదోక్త సాంప్రదాయసిద్ధ పూజలను నిర్వహించారు.

prajamantalau daily pages (21-11)_times of varha main (13-2).qxd 11/21/2023 2:20 AM Page 6



# బిఆర్ఎస్‌ను గద్దెదించడమే లక్ష్యంగా పనిచేస్తాం

## రోడ్డు షోలో పాల్గొన్న

**నియోజకవర్గ ఇంచార్జ్ జి. రాజేశం గౌడ్, ధర్మపురి అసెంబ్లీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్**



**ధర్మపురి నవంబర్ 20 (ప్రజామంటలు):** ధర్మపురి నియోజకవర్గం ధర్మపురి మండల్, గ్రామం ఖానాపూర్ నందు జరిగిన రోడ్డు షో కార్యక్రమంలో జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జ్ జి. రాజేశం గౌడ్ పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమంలో ధర్మపురి అసెంబ్లీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్, డీసీఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, ధర్మపురి జడ్పిటిసి అరుణ, బుగ్గారం జడ్పిటిసి రాజేందర్, రైతుబంధు నాయకుడు సత్యనారాయణ రెడ్డి యూత్ సభ్యులు మాజీ కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో కొప్పుల ఈశ్వర్ ని గెలిపించాలని కోరారు.



మల్లాపూర్ మండలం ఓబులాపూర్ గ్రామ శివారులోని ఒక దాబాలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్నారని నమ్మదగిన సమాచారం మేరకు దాబా పై రైడ్ చేయగా మొత్తం 18 లీటర్ల మద్యం పట్టుబడింది. దాని విలువ అందాద 15 వేల రూపాయల వరకు ఉంటుంది. మద్యాన్ని సీజ్ చేసి కేసు నమోదు చేయనైనదని ఎస్ఐ నవీన్ తెలిపారు.

## తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ కు అవకాశమివ్వండి

**సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి**



**జగిత్యాల నవంబర్ 20 (ప్రజామంటలు):** తెలంగాణా రాష్ట్రంలో నియంతృత్వ, అప్రజాస్వామిక, కుటుంబ, ఏకపక్ష పాలన సాగుతోందని ఇందుర్తి మాజీ శాసనసభ్యులు, సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, సీపీఐ రాష్ట్ర ఎన్నికల కో ఆర్డినేటర్ చాడ వెంకట్ రెడ్డి కేసీఆర్ ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. సోమవారం జగిత్యాల జిల్లా కేంద్రంలో ఎమ్మెల్సీ , కాంగ్రెస్ పార్టీ జగిత్యాల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డి , సీపీఐ నాయకులతో కలిసి చాడ వెంకట్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆత్మ గౌరవం కోసం సబ్బండ వర్గాలు కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ఆత్మవంచనతో కూడిన పరిపాలన సాగుతుండగా ప్రజలు విసిగిపోయారని పేర్కొన్నారు. జగిత్యాలలో కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ లో ఉన్న అభ్యర్థి ప్రజల మనిషిగా, ప్రశ్నించే గొంతుకగా ఉన్న తాటిపర్తి జీవన్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ అందుకు సీపీఐ పూర్తి స్థాయిలో మద్దతు తెలిపి మా శ్రేణులు కృషిచేస్తున్నారని వెంకట్ రెడ్డి తెలిపారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ.. కార్మిక ఉద్యమ పార్టీ సీపీఐ అని అన్నారు. నిరుపేదలకు అన్నింటా అండగా ఉండి పోరాటాలు చేస్తుందని పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలుపడం పట్ల సీపీఐ ని జీవన్ రెడ్డి అభినందించారు. సమావేశంలో జగిత్యాల మున్సిపల్ మాజీ చైర్మన్ గిరి నాగభూషణం, సీపీఐ కరీంనగర్, జగిత్యాల జిల్లా కార్యద ర్శులు మర్రి వెంకటస్వామి, వెన్న సురేష్, జిల్లా సహాయ కార్యదర్శి ఇరుగురాల భూమేశ్వర్, ఏఐఎస్ఎఫ్ జగిత్యాల పట్టణ కార్యదర్శి శివసాయి రెడ్డి, భారత్ బచావో జిల్లా కో ఆర్డినేటర్ పిట్టల నారాయణ, అక్రమ్, వెన్న మహేష్, మల్లేష్, దేవదాస్, భూమన్న, సౌమ్య, నాగరాణి, సంజయ్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



### సీపీఐ జిల్లా కార్యాలయాన్ని ప్రారంభించిన "చాడ"

జగిత్యాల జిల్లా కేంద్రంలో సీపీఐ జిల్లా పార్టీ కార్యాలయాన్ని జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. జగిత్యాల బై పాస్ రోడ్డులో పార్టీ కార్యక్రమాల నిర్వహణ, పార్టీ నిర్మాణం విషయంలో నాయకులతో సమావేశాలు తదితర అవసరాల కోసం కార్యాలయాన్ని ఏర్పాటు చేశామని జగిత్యాల జిల్లా సీపీఐ కార్యదర్శి వెన్న సురేష్ తెలిపారు. సీపీఐ జాతీయ కార్యదర్శి కార్యాలయాన్ని ప్రారంభించడం సంతోషదాయకమన్నారు.

## ఎన్నికల లెక్కింపు కేంద్రాన్ని ఎన్నికల పరిశీలకులతో పరిశీలించిన జిల్లా కలెక్టర్



**జగిత్యాల నవంబర్ 20 (ప్రజామంటలు):** శాసన సభ ఎన్నికల లెక్కింపు కేంద్రాలలో పనులను త్వరితగతిన పూర్తిచేయాలని జిల్లా ఎన్నికల అధికారిణి, కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా తెలిపారు. సోమవారం నూకపల్లి లోని విఆర్కె కళాశాలలో ఏర్పాటు చేసిన లెక్కింపు కేంద్రంను ఎన్నికల పరిశీలకులు, అదనపు కలెక్టర్లు, రిటర్నింగ్ అధికారులతో కలిసి సందర్శించారు. స్ట్రాంగ్ రూమ్స్, లెక్కింపు గదులు, ఏజెంట్స్ రూట్, మీడియా పాయింట్, తదితర ఏర్పాట్లను పరిశీలకులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల పరిశీలకులు రాజీవ్ రంజన్ మీనా, హెచ్. బసవ రాజేంద్ర, వివేకానంద సింగ్, ఎస్పి సన్ ప్రీత్ సింఘ్, అదనపు కలెక్టర్లు బి.ఎస్.లత, దివాకర, ఆర్డీఓ/రిటర్నింగ్ అధికారులు, డిఎస్పీ, ఇతర శాఖల అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## చిగురుమామిడి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ

**కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఐపీఎస్**



**చిగురుమామిడి నవంబర్ 20 (ప్రజామంటలు):** కరీంనగర్ కమీషనరేట్ లో గల చిగురుమామిడి పోలీస్ స్టేషన్ ను సోమవారం నాడు కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఆకస్మిక తనిఖీచేశారు. పోలీస్ స్టేషన్ లోని పలు రికార్డులను పరిశీలించారు. ఎన్నికల నేరస్థుల, రౌడీ షీటర్ల వివరాలు తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని అవసరమైన అన్నీ ప్రాంతాల్లో ఫ్లాగ్ మార్చ్, రూట్ మార్చ్, వాహన తనిఖీలు, లు నిర్వహించి ఓటర్ల కు భద్రతా భావాన్ని కలిగించాలని, పాత ఎన్నికల నేరస్థులు, రౌడీ షీటర్లు ఎన్నికల కోడ్ ఉల్లంఘించి ఎన్నికల ప్రక్రియ కు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవన్నారు. పోలీస్ స్టేషన్ లో ఉన్న సిబ్బందితో వారికి కేటాయించబడ్డ ప్రాంత పరిధి గురించి అడిగి తెలుసుకున్నారు. రానున్న రోజుల్లో ఎన్నికల ప్రచారం ఎక్కువగా జరగనున్నందున రెట్టించిన ఉత్సాహంతో, పటిష్ట ప్రణాళికతో పనిచేయాలన్నారు. మోడల్ కోడ్ ఉల్లంఘనలపై దృష్టి పెట్టాలని, గుర్తిస్తే వెంటనే కేసులు నమోదు చేయాలన్నారు. నిఘా వ్యవస్థను పటిష్ట పరచి అనుమతి లేని సమావేశాలు, విందు కార్యక్రమాలు, అక్రమ పంపిణీలను గుర్తించి భాద్యులతో పాటు సహకరించిన వారిపై కూడా కేసులు నమోదు చేయాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో గల సమస్యాత్మక, సున్నితమైన పోలింగ్ కేంద్రాల వివరాలు తెలుసుకున్నారు. గతంలో ఎన్నికల సమయంలో గొడవలు చేసిన లేదా అల్లర్లను సృష్టించి, ప్రజలను భయభ్రాంతులకు గురి చేసి, ఓటర్లను ప్రభావితం చేసే ఎన్నికల నేరస్థులపై, రౌడీ షీటర్ల పై పటిష్ట నిఘా ఏర్పాటు చేయాలని, వారిని సంబంధిత అధికారుల ఎదుట బైండోవర్ చేయాలనీ, ఉల్లంఘిస్తే బౌండ్ డౌన్ చేసి పూచికత్తు సొమ్ము మొత్తాన్ని జప్తు చేయాల్సి వస్తుందని మరియు జైలు శిక్షకూడా విధించబడుతుందని, ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు పోలీస్ వారికి పూర్తిగా సహకరించాలని, ఎన్నికల ప్రక్రియకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడే ప్రయత్నం చేసిన లేదా పాల్పడిన చాలా కఠినంగా వ్యవహరిస్తామన్నారు. వారి కదలికలపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచుతామన్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున విధుల్లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో ఎన్నికల నియమావాళిని రాజకీయ పార్టీలకు, వ్యక్తులకు అతీతంగా నిష్పక్షపాతంగా, పారదర్శకంగా పక్కాగా అమలు పరచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.హెచ్.ఓ., సబ్ ఇన్స్పెక్టర్, బి. రాజేష్ సిబ్బంది పాల్గొన్నారు.

## కారు గుర్తుకు ఓటు వేసి క్రాంతి కిరణ్‌ను ఎమ్మెల్యేగా గెలిపించండి

**బిఆర్ఎస్ పార్టీ అందోల్ ఎమ్మెల్యే అభ్యర్థి క్రాంతి కిరణ్ సతీమణి పద్మావతి**

(సంగమేశ్వర్, రేగోడు రిపోర్టర్)



**రేగోడు నవంబర్ 20 (ప్రజామంటలు):** కారు గుర్తుకు ఓటు వేసి క్రాంతి కిరణ్ గెలిపించాలని బిఆర్ఎస్ పార్టీ అందోల్ ఎమ్మెల్యే అభ్యర్థి క్రాంతి కిరణ్ సతీమణి పద్మావతి అన్నారు. సోమవారం రేగోడు మండలంలోని తిమ్మాపురం, వెంకటాపురం గ్రామాలలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి క్రాంతి కిరణ్ ను ఎమ్మెల్యేగా గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రమేష్, సర్పంచ్ నిర్మల హనుమంతు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆరెపల్లిలో దూసుకెళ్తున్న కారు ప్రచారం

**సర్పంచుల ఫోరం అధ్యక్షులు రామారావు**



**ఎల్కతుర్తి నవంబర్ 20 (ప్రజామంటలు):** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని ఆరెపల్లి గ్రామంలో హుస్నాబాద్ అభ్యర్థి వోడితెల సతీష్ కుమార్ కొరకు సర్పంచుల ఫోరం అధ్యక్షులు ఆరేపల్లి సర్పంచ్ ఇంటింట ప్రచారం చేస్తూ అభివృద్ధి పనులు వివరిస్తూ మన ఊరిలో ఉన్న వార్డులన్నీ సీసీ రోడ్లను వేసుకోవడం జరిగిందని మన గ్రామ సర్పంచిని ఏకగ్రీవంగా ఎన్నికైనందున మన యందు ప్రేమతో అధిక నిధులను ఇస్తూ గ్రామపంచాయతీ భవనానికి 21 లక్షలు మంజూరు చేయడం జరిగిందని అలాగే పలు అభివృద్ధి పనులు గాని అధిక మెజారిటీని ఇచ్చి సతీష్ బాబు గెలుపు కొరకు అందరము కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రమ సమ్మయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు ఓదెలు, వార్డు మెంబర్ రవీందర్, స్వామి, రవి, నాగేశ్వర్, అంబిర్, మొగిలి, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇందిరాగాంధీ 106వ జయంతి



**సనత్ నగర్ నవంబర్ 20 (ప్రజామంటలు):** దివంగత మాజీ ప్రధానమంత్రి, బడుగువర్గాల ఆశాజ్యోతి ఇందిరాగాంధీ 106వ జయంతి వేడుకలను టీపీసీసీ ఎన్నికల మేనిఫెస్టో కమిటీ మెంబర్, మర్రి చెన్నారెడ్డి ఫౌండేషన్ చైర్మన్ మర్రి ఆదిత్యారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా బోయిగూడ మోండా మార్కెట్ లోని ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో టీపీసీసీ సెక్రటరీ, ఇందిరమ్మ కమిటీ మాజీ ఛైర్మన్ ఎన్.విఠల్, నాయకులు డా. శివకుమార్ లాల్, వీ.ఎస్. నారాయణ, డి. శ్రీనివాస్, పి.రాజేందర్, కే. దానయ్య, సీపీ శంకర్, ఆర్. కృష్ణ, ఎం. దశరథ్, రాము, సురేశ్, హేమలత, విలాస్ రావు, జగదీశ్, శ్యామ్, నజీర్, అడ్డూ, సిద్దిఖీ, షేఖ్ యాకుబ్, ఇలియాస్ పాల్గొన్నారు.

## మహిళల కోసం ప్రత్యేక మ్యానిఫెస్టో రూపొందించిన ముఖ్యమంత్రి కేసీఆర్




**చిగురుమామిడి నవంబర్ 20 ( ప్రజామంటలు):** శ్రీరేణుక మాత మహిళ సంక్షేమ సంఘం అధ్యక్షురాలు పెరుమడ్ల మానస, ప్రధాన కార్యదర్శి కొత్తూరి కృష్ణవేణి, ఉపాధ్యక్షురాలు బొమ్మ పద్మ, సహాయ కార్యదర్శి కాసారపు రాధిక, సభ్యులు పెరుమడ్ల సుజాత, పెరుమడ్ల అనిత, పెరుమడ్ల లత తోపాటు వంద మంది సభ్యులు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుంజపడుగు హరిప్రసాద్ ఆధ్వర్యంలో సోమవారం రాష్ట్ర మంత్రివర్యులు కరీంనగర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గంగుల కమలాకర్ కార్యాలయంలో కలిసి మద్దతు ప్రకటిస్తూ బిఆర్ఎస్ పార్టీ లో చేరడం జరిగింది.పార్టీలో చేరిన వారందరికీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా గంగుల కమలాకర్ మాట్లాడుతూ కేసీఆర్ నాయకత్వంలో ప్రభుత్వం మహిళల కోసం ప్రత్యేకమైన కార్యక్రమాలు అమలు చేస్తుందని వచ్చే నూతన ప్రభుత్వంలో కూడ మహిళల కోసం అనేక కార్యక్రమాలు రూపకల్పన చేయడం జరిగిందని అందులో ముఖ్యంగా వంట గ్యాస్ సిలిండర్ 400 రూపాయలకే అందించాలని కేసీఆర్ నిర్ణయించారని, ప్రతి మహిళకు మూడు వేల రూపాయలు ప్రతి నెల వచ్చే విధంగా మేనిఫెస్టో రూపొందించడం జరిగిందని అదేవిధంగా ప్రతి కుటుంబానికి ఆరు కిలోల సన్న బియ్యం కేసీఆర్ ముఖ్యమంత్రి కాగానే అమలు చేయడం జరుగుతుందని గృహలక్ష్మి, కళ్యాణలక్ష్మి, ఇలా కేసీఆర్ ఏ పథకం తీసుకున్న మహిళలను దృష్టిలో పెట్టుకొని తీసుకున్నారని అందుకే మహిళలు ఈప్రభుత్వానికి మద్దతుగా నిలుస్తున్నారు మహిళలు అదేవిధంగా రాష్ట్ర ప్రజలు మళ్లీ ముఖ్యమంత్రిగా కేసీఆర్ రావాలనే కోరుకుంటున్నారని వారు అన్నారు.

## బిఆర్ఎస్ లో చేరికల పరంపర

**గౌరవెల్లి, చిన్నగుబ్బడి గ్రామాల నుండి చేరిన 15 మంది యువకులు**

**హుస్నాబాద్ నవంబర్ 20 (ప్రజామంటలు):** అక్కన్నపేట మండలం గౌరవెల్లి, చిన్నగుబ్బడి గ్రామాల నుండి 15 మంది యువకులు హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి గౌరవెల్లి, చిన్నగుబ్బడి గ్రామాల నుండి 15 మంది యువకులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి వొడితల సతీష్ కుమార్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ.... బీఆర్ఎస్ పార్టీ అమలు చేస్తున్న అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలకు ఆకర్షితులమై అలాగే 2023 బీఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టోలోని అంశాల వల్ల ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని అలాగే హుస్నాబాద్ ఎమ్మెల్యేగా సతీష్ కుమార్ రెండు పర్యాయాలు గణనీయంగా అభివృద్ధి చేశారని మూడవసారి కూడా సతీష్ కుమార్ ను ఎమ్మెల్యేగా గెలిపించుకొని ఈ అభివృద్ధి ఇలాగే కొనసాగించుకోవాలని ఆయనకు మద్దతుగా బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నామని వెల్లడించారు.



## వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయం

**సికింద్రాబాద్ నవంబర్ 20 (ప్రజామంటలు):** రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో మెజార్టీ స్థానాల్లో కాంగ్రెస్ గెలిచి, ప్రభుత్వం ఏర్పాటు చేయబోతుందని సికింద్రాబాద్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదం సంతోష్ కుమార్ అన్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గంలోని అడ్డగుట్ట ప్రాంతంలోని బస్తీల్లో స్థానిక కాంగ్రెస్పార్టీ శ్రేణులతో కలసి ఎన్నికల ప్రచార పాదయాత్రను నిర్వహించారు. పూర్తిగా అవినీతిలో కూరుకుపోయిన బీఆర్ఎస్ సర్కార్ కు రాష్ట్రంలో పాలించే నైతిక హక్కు గాని ఓట్లు అడిగే అర్హత కూడ లేదన్నారు. ప్రచారంలో అడ్డగుట్ట కాంగ్రెస్ ప్రెసిడెంట్ గంటరాజు సాగర్, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలే నా బలం, బలగం

### విశ్వసనీయతకు మారుపేరు బీఆర్ఎస్

### అభివృద్ధి, సంక్షేమ పథకాల రథసారధి కేసీఆర్



**సైదాపూర్ నవంబర్ 20 (ప్రజామంటలు):** సైదాపూర్ మండలం ఎలబోతారం, అలాగే అనుబంధ గ్రామం చింతల పల్లి, రాములపల్లి, రామచంద్రాపూర్, అనుబంధ గ్రామం కురుమపల్లి, జాగీర్ పల్లి, సైదాపూర్ వెన్కేపల్లి గ్రామాలలో హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి సతీష్ కుమార్, హుస్నాబాద్ బీఆర్ఎస్ ఎన్నికల ఇంచార్జ్ మాజీమంత్రి పెద్దిరెడ్డి తో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈనెల 30న జరిగే శాసనసభ ఎన్నికల్లో ప్రజలందరూ బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటేసి కేసీఆర్ నాయకత్వాన్ని బలపరుస్తూ హుస్నాబాద్ ఎమ్మెల్యేగా మూడవసారి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రతి గ్రామంలో సతీష్ కుమార్ ప్రచారానికి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తున్నది, మహిళలు, యువకులు, వృద్ధులు, ప్రజలందరూ ఆయనకు ఘన స్వాగతం పలుకుతున్నారు. మంగళ హారతుల తో, బొట్టు పెట్టి స్వాగతం పలుకుతున్నారు.

ఉమ్మడి రాష్ట్రంలో 2014 కంటే ముందు పరిస్థితులు ఏ విధంగా ఉండే, గడిచిన తొమ్మిదిన్నర సంవత్సరాలలో ఏ విధంగా అభివృద్ధి చెందింది ప్రజలందరూ గమనించాలని ఎలక్షన్ల అప్పుడే కనబడే ప్రతిపక్ష పార్టీల నాయకుల మాటలు నమ్మవద్దని, మీ వాడిని, మీలో ఒకడిని, అడిగిన ప్రతి పని చేస్తూ నియోజకవర్గాన్ని సాగునీరు, త్రాగునీరు, విద్య, వైద్య, మౌలిక సదుపాయాల రంగాలలో అభివృద్ధి చేశానని ముమ్ముందు నియోజకవర్గ అభివృద్ధిపై స్పష్టమైన ప్రణాళికతో ముందుకు వెళుతున్నానని, ప్రతిపక్ష పార్టీల నాయకులకు అధికారం పై ఉన్న శ్రద్ధ అభివృద్ధిపై లేదని నియోజకవర్గ ప్రజలు తెలివైన వారు, ఉద్యమకారులు, విజ్ఞానవంతులు, మంచి, చెడు తెలిసినవారు అభివృద్ధిని చూసి మరొకసారి బీఆర్ఎస్ పార్టీని అధికారంలోకి తెచ్చుకోవాలని హుస్నాబాద్ ఎమ్మెల్యేగా తనను భారీ మెజారిటీతో గెలిపించాలని సతీష్ కుమార్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సతీష్ కుమార్ మేనమామ వేముగంటి భాస్కరరావు, సర్పంచ్ శిరీష ముకుంద రెడ్డి.మాజీ సర్పంచ్ మారబోయిన శ్రీనివాస్, సైదాపూర్ ఎంపీపీ సారబుడ్ల ప్రభాకర్ రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు కొండ గణేష్, కొత్త తిరుపతి రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు కొత్త రాజిరెడ్డి, కైయిత రాములు, ఆవునూరు పాపయ్య, చింతలత కుమారస్వామి, ఎలపోతారం గ్రామ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నమ్మిడ్ల రవీందర్, టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



జగిత్యాల బ్రాహ్మణ వీధి హరిహరాలయంలో పవిత్ర కార్తీక సోమవారాన్ని పురస్కరించుకొని భక్తులు విశేష సంఖ్యలో ఆలయానికి చేరుకొని పంచామృతాలతో పరమశివుని పూజించారు. మహిళా భక్తులు కార్తీకదీప దానం జేశారు. శివనామస్మరణతో ఆలయమంతా మారుమోగింది







పొలాస, తక్కల్లపల్లీ, కల్లేడ గ్రామాలలో గౌల్ఫ్ బాధితుల కుటుంబాలను కలిసి ఎన్ఆర్ఐ ఫాలసీ గురించి వివరిస్తూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వెయ్యాలని, జీవన్ రెడ్డి ని బారి మెజారిటీతో గెలిపించుకుందాం అని ప్రతి గ్రామములో ఎన్ఆర్ఐ స్టిక్కర్ ఆవిష్కరణ చేస్తూ పొలాస నందన్న చేతుల మీదుగా ఎన్ఆర్ఐ పోస్టర్ ఆవిష్కరణ చేయించిన ఎన్ఆర్ఐ కన్వీనర్ డా. షేక్ చాంద్ పాషా

## 24న ప్రేక్షకుల ముందుకు వస్తున్న ఆదికేశవ

పంజా వైష్ణవ్ తేజ్ సినిమా 'ఆదికేశవ' ఈ నెల 24న విడుదలకి సిద్ధం అవుతోంది. శ్రీకాంత్ రెడ్డి దర్శకత్వం వహించి, శ్రీలీల కథానాయికగా చేసిన ఈ సినిమా షూటింగ్ సమయంలో వైష్ణవ్ తేజ్ ఆహారం విషయంలో ఆసక్తికరం అంశం బయటపెట్టాడు. వైష్ణవ్ తేజ్ లంచ్ లో ఏమి తింటాడో తెలిస్తే షాకవుతారు. పంజా వైష్ణవ్ తేజ్ ఈ నెల 24న విడుదలకి సర్వం సిద్ధం అయింది.

## వాసవి మాత ఆలయంలో ఘనంగా రుద్రాభిషేకం



**జగిత్యాల నవంబర్ 20 (ప్రజామంటలు):** జగిత్యాల పట్నంలోని వైశ్య భవన్ వాసవి మాత ఆలయంలో సోమవారం పవిత్ర కార్తీక మాసంలో భాగంగా రుద్రాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు ప్రత్యేకంగా స్వహస్తాలతో రుద్రాభిషేకం నిర్వహించారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాద వితరణ, ఆశీర్వచనము, అన్న ప్రసాదము అందజేశారు. వైదిక క్రతువులు ఆలయ ప్రధాన అర్చకులు సిరిసిల్ల భాస్కర్ శర్మ తోపాటు రాంప్రసాద్ శర్మ, కేదార్నాథ్ శర్మ, శ్రీధర వెంకటరమణ శర్మ, తదితరులు నిర్వహించారు. ఆలయాన్ని సాంప్రదాయ బద్ధంగా సర్వాంగ సుందరంగా అలంకరించారు. శివనామస్మరణతో ఆలయం అంతా మారుమోగింది. ప్రత్యేక వేదికపై పరమశివుని వాసవి మాత విగ్రహాల నుంచి పూజలు కొనసాగించారు.

# భావోద్రేకాల రాజకీయాలే దేశ పేదరికానికి కారణం

### ఉచితాల పేర పేదరికాన్ని పోషిస్తున్న ప్రభుత్వాలు

### యువతలోని చైతన్యమే పేదరికాన్ని అంతమొందించాలి

### ఓటు హక్కే ఆయుధంగా పేదల జీవితాలు మారాలి



సి హెచ్. వి ప్రభాకర్ రావు,
సీనియర్ జర్నలిస్ట్,
9391533339

దళిత, అల్ప సంఖ్యాకుల పేర అన్నీ రాజకీయపార్టీలు పెద వారి జీవితాలతో ఆటలాడు కొంటున్నాయని అని అంటే అతిశయోక్తి కాదు. కొన్ని పార్టీలు వారిని ఓదారుస్తున్నామని ప్రచారం చేసుకొంటే, మరికొన్ని మతాల పేరిట వారిని సమాజానికి దూరం చేస్తున్నాయి. రాజకీయ పార్టీల చదారంగంలో ఈ వర్గాల పెదప్రజాలు పావులుగా మలమల మాదిప్ప వతునారు. దీనికి తొడ ఆయా వర్గాల నాయకులమని చెప్పుకొనే వారు కూడా వారి వర్గంలోని పెదలను మభ్యపెడుతూ, తమ పబ్బం గడుపు కొంటున్నారు. సమాజంలో ప్రజలందరూ కనీస అవసరాలైన కూడు, గుడ్డ, నీడ కొరకు నిరంతరం శ్రామిస్తున్నారు. పేయజలలోని పెద వర్గాలకు మతాలకు అతీతంగా చేయుటను అందించి, వారై పేదరికాన్ని దూరం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలదీ. జే దేశంలోనైనా, ఇది ఆ దేశ రాజ్యంగా చెప్పే మాటనే. కానీ పాలక వర్గాలు తమ రాజకీయ లబ్ది కొరకు పెదలను మరింత పెదలుగా చేస్తూ, మతలపర్య వారిని విడదీస్తూ, తమ రాజ్యాధికారాన్నినిలుపుకొనే ప్రయత్నం చేస్తున్నాయి. దేశ ఆర్థిక విధానాలు భూస్వాముల, ధనవంతుల, కార్పొరేట్ వర్గాల ఆకాంక్షల మేరకు, వారిని మరింత ధన్యవంతులను చేయడానికి వీలైన విధానాలు అవలంభించడం వల్ల, దేశంలో పేదరికం పెరిగిపోతుంది. రోజురోజుకూ పేదల సంఖ్య పెరిగిపోతుంది. భారత దేశంలో దాదాపు 80 కోట్ల మంది ప్రజలు ప్రభుత్వం ప్రతి నెల ఉచితంగా ఇచ్చే ఐదు కిలోల బియ్యం కొరకు ఎదిరి చూస్తున్నారంటేనే, దేశ ఆర్థిక విధానాలు ఏవిధంగా దేశాభివృద్ధికి అనుగుణంగా ఉన్నాయో అర్థం అవుతుంటొంది.. దేశంలో ఉన్న పెదలలో అధిక సంఖ్యాకులు దళితులు, అల్ప సంఖ్యాక వర్గం ప్రజలే అని ప్రభుత్వ లెక్కలే చెపుతున్నాయి. అంకెల గారడీని ప్రక్కన పెట్టి, మన ప్రక్కన ఉన్న జనాన్ని చూస్తే ఈ విషయం స్పష్టంగా అర్థం అవుతుంది.

దళితులు, అల్ప సంఖ్యాక వర్గం ప్రజలు, దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సారలు పూర్తవుతున్న ఈ అమృత్ కాలంలో కూడా ప్రభుత్వం కదానం చేసే బియ్యమపై ఆధారపడి జీవిస్తున్నారంటే, దేశాభివృద్ధి ఏరీతిగా ఉందో అర్థం అవుతుంది. దేశాన్ని కాంగ్రెస్, బిజేపి పార్టీలే ఈ 75 సంవత్సరాలు పాలించాయి. మధ్యలో జనతా పార్టీ వచ్చినా, అది కూడా ఇందులోని వారితో ఏర్పడ్డదె. గత ముప్పై ఏళ్లుగా దేశంలో ఆర్థిక సరళీకరణ విధానాలని, లైసన్స్ రాజ్ పోయిందని, అందరికీ అన్నీ అవకాశాలు వచ్చాయని ప్రచారం చేసుకొంటున్నారు. కానీ ఆ అందరూ మాత్రం ఒక ప్రత్యేక వర్గంలోని అందరూ మాత్రమే అన్నది దేశంలోని పేదరికాన్ని చూస్తే అర్థం అవుతుంది.

ఆర్థిక అభివృద్ధి అనేది రెండు రకాలుగా ఉంటుందని ఆర్థిక నిపుణులు చెపుతుంటారు. ఇప్పుడు దేశంలో జరుగుటన్నది ఇదే. జనాభా పెరిగినట్లే పెదాలు పేరుగుతున్నారు. ప్రహబుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు చేపడుతున్నా, పేదల జీవితాలలో ఎలాంటి మార్పు రావడం లేదు. వారిక అండాల్సిన అవకాశాలు కనీస స్థాయిలో కూడా అందడం లేదు. నాణ్యమైన, ఉన్నతమైన ద్య అందరికీ సమానంగా అందిన రోజున మాత్రమే నిమ్న వర్గాలలో ఆర్థికాభివృద్ధి జరిగే అవకాశం ఉంటుంది. ఉదాహరణగా దళిత, మైనార్టీ వర్గాలలోని కొంత మంది ఉన్నత విద్యావంతులై, రాజకీయంగానే కాదు ఆర్థికంగా కూడా ఎదిగి, ఇతర వర్గాలతో సమానంగా గుర్తించబడుతున్నారు. అదే విద్య కు నోచుకోని ఈ వర్గాల ప్రజలు ఇంకా ప్రభుత్వ ఉచిత పాతకళాపీ ఆధారపడి పూరీ గుడిసెల్లో జీవిస్తున్నారు. పూరీ గుడిసెల్లో ఉండే వారికి ఒక విద్యనే కాదు, వైద్యం, బాటకాడానిక్ కావాల్సిన కనీస సంపాదన కూడా లేదు. అందుకే వీరంతా రాజకీయ పరతీల వోటు బ్యాంకుల్లా మారి, వారి దాయాదాఖయినయాల మీద ఆధారపడి జీవిస్తున్నారండంలో ఆశ్చర్యం లేదు. ఈ వర్గాల ప్రజల అవతలు పొందడానికి కొన్ని పార్టీలు ఉచిత పథకాలను, పెన్షన్లను ఎరగా వేస్తే, మరి కొన్ని పార్టీలు మతాన్ని, మత విశ్వాసాలను జెరాగా



వేస్తుంటాయి. ఇందులో హైందవ, ఇస్లాం అనే బేధం లేదు. అందరూ ఒకే విధంగా వీరిన భయపెడుతూ, తమ అధికార పరిధి దాటి పోకుండా కాపాడుకొంటారు. ఎనషన్లు, ఉచిత బియ్యం ఇతర పథకాల కొరకు ఎదిరి చూసే ఈ జనంలో 90 శాతం మంది నిరక్షరాస్యులే. వీరికి సరియైన విద్యను, వైద్యాన్ని అందించడానికి ఏ రాజకీయ పార్టీ అధికారంలో ఉన్నా చేసేది నామామాత్రమే. వీరికి విద్య అందితే, వీరంతా తరమా స్థాయికి ఎదిగిపోతారనే భయమే కారణం కావచ్చు. ఎన్ని ప్రభుత్వాలు మారినా, ఆ పార్టీల సిద్దాంతాలు కూడు, వారిలోని కుత్సిత బుద్ధి మారితే తప్ప ఈ వర్గాలకు న్యాయం జరగదు. ప్రపంచంలోనే అతి గొప్ప ఆర్థిక వ్యవస్థ ఉన్న దేశంగా భారత దేశాన్ని చూపుతుంటారు. అధికారంలో ఉన్న వారు దీన్ని ఎంతో గొప్పగా ప్రచారం చేసుకొంటారు. కానీ దేశంలో ఇంకా 80 కోట్ల మంది ప్రజలు ఎందుకు ప్రభుత్వం ఇచ్చే ఐదుకోలోల బియ్యం కొరకు రేషన్ షాప్ ల ముందు క్యూ కడుతున్నారో, అందులో ఉన్న తర్కం ఏమిటో చెప్పర్. చెప్పలేరు. వారికి ఈ పెడలే ఓటు బ్యాంక్ అని, వేరు వేసే ఓట్లతోనే తాము అధికారంలో ఉంటామని తెలుసు. ఎన్ని ప్రభుత్వాలు మారినా, వారి ఆర్థిక, రాజకీయ విధానాలు మారకుంటే, ఎన్ని ఉచితాలు, ఎన్ని పెన్షన్లు ఇచ్చినా దేశంలో పేదరికం తగ్గదు. మన దేశం ప్రపంచంలోనే మ్మోదటి స్థానంలోకి ఎదిగినా, పేదరికం మరింత పెరుగుతుంది. పేదరికం తగ్గి ప్రజలు విద్యావంతులు, వివేకవంతులైతే ఈ రాజకీయ నాయకుల కుత్సితయాలు, వీరి ఆకసరం అసంపాదనా మార్గాలు బయటపడతాయనే భయం తోనే వీరు ప్రజలను మతం, ప్రాంతం. స్వాభిమానం అని ఎప్పుడు ఏదో ఒక భావోద్వేషాలకు లోనూ చేసి తమ అవసరాలు తీరుచుకొని, అధికారం చేపడతారు. సగానికి దగ్గరలో ఉన్న యువ ఓటర్లు నేటి రాజకీయ పరిస్తొఇటులను, తమ ఆర్థిక పరిస్థితులను భేరీజు వేసుకొని, ఎందుకు తమ ముందే తమ ప్రక్కవారు ఎంతో ఎత్తుకు ఎదిగిపోతే, తాము ఎందుకు ఇంకా పెదరికంలో ఉన్నామో ఆలోచించుకోవాలి. ఆత్మ పరిశీలన చేసుకోవాలి. నిజాయితీతో తమ ఓటు హక్కు వినియోగించుకోవాలి. భావోద్రేకాలతో రాజకీయ పార్టీల మాటలను నమ్మినన్నాలు దేశం మరింత పేద దేశంగానే ఉంది పోతుంది. మానసిక బానిస బావాలతో, అరువు తెచ్చుకొన్న సిద్ధాంతలతో "మా జన్మమే మా పేదరికానికి కారణం" అనే నీచభావన వీడి, స్వంత ఆలోచనలతో యువత ముందుకెళితేనే దేశాభివృద్ధి, సమసమాజం సాధ్యం.

# కాంగ్రెస్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోలో ఆరు అంశాలు

### అమలు చేయడం సాధ్యమా?



**సైదాపూర్ నవంబర్ 20 (ప్రజామంటలు):** సైదాపూర్ మండల్ బొమ్మకల్ గ్రామంలో బి ఆర్ స్ గెలుపు కై మేనిఫెస్టో తో ప్రచారం చేయగా, బిఆర్ఎస్ ప్రచారంలో గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో గెలవాలని లక్ష్యాన్ని పెట్టుకొని ,దిశా నిర్దేశం లేని వాగ్దానాలతో ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో అది చేశాం ఇది చేశాం అని తాతలు నాయనమ్మలు ,ఇవి కట్టారు ,అవి కట్టారు అని గత పురాణాలు చెప్పుకుంటూ ప్రజలని మాటలతో, మాయలతో కలలో కూడా ఊహించని నెరవేరని వాగ్దానాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో మేనిఫెస్టో రూపకంగా ప్రజలను మభ్యపెట్టి మోసం చేసే ప్రయత్నం చేస్తూ ఉందని, ఇప్పటికీ ప్రజల్లో బిఆర్ఎస్ పార్టీపై కేసీఆర్ పాలనపై బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణలో మును పెన్నడు లేని కార్యక్రమాలు ఎన్నికల్లో కళ్యాణ లక్ష్మి, కంటి వెలుగు, వృద్ధాప్య పింఛన్ల పెంపు, సాగునీరు, 24 గంటలు కరెంటు, రైతు బంధు, మొదలగునవి, బిఆర్ఎస్ ప్రకటించిన మేనిఫెస్టోను నెరవేర్చి ప్రజల్లో ఎప్పటికీ చెరగని ముద్ర వేసిన కేసిఆర్ ప్రభుత్వం మూడోసారి కూడా విజయాన్ని సాధిస్తున్న ధనే నమ్మకం ప్రజల్లో ఇప్పటికీ ఉంది అని బిఆర్ఎస్ నాయకులు గ్రామ రైతు బందు సమితి అధ్యక్షుడు రవితేజ, బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజేంద్రప్రసాద్, రుద్రారపు శ్రావణ్, రుద్రారపు కార్తీక్, మహిళా అధ్యక్షులు కొంకట కోమల, రుద్రారపు విజయ, మైల మొగిలి , పలువురు బిఆర్ఎస్ పార్టీ అభిమానులు తెలియజేశారు.

# రాష్ట్రంలో వచ్చేది బీజేపీ ప్రభుత్వం

### కుత్బుల్లాపూర్ బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్

**సికింద్రాబాద్ నవంబర్ 20 ( ప్రజామంటలు):** కుత్బుల్లాపూర్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ నిజాంపేట లోని బండారి లేఔట్ లో బిక్షపతి నిర్వహించిన బహిరంగ సభకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ కు స్థానికులు పెద్ద సంఖ్యలో మద్దతు పలికారు. ఇటీవల బీజేపీ విడుదల చేసిన ఎన్నికల మేనిఫెస్టో బాగుందని పలువురు పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో అత్యధిక స్థానాల్లో బీజేపీ అభ్యర్థులు గెలుపొందడం ఖాయమని, వచ్చేది బీజేపీ ప్రభుత్వమని ఈసందర్భగా కూన శ్రీశైలం గౌడ్ పేర్కొన్నారు. ఈసందర్భంగా పలువురు యువకులు బీజేపీ లో చేరారు. సీనియర్ నాయకులు సతీష్ ముదిరాజ్, భారతీయ ఓబీసీ హైదరాబాద్ జిల్లా ప్రెసిడెంట్ పొట్లకాయల వెంకటేశ్వర్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.



# సనత్ నగర్ లో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి రోడ్డు షో

### భారీగా హాజరైన బీజేపీ శ్రేణులు, అభిమానులు



**సనత్ నగర్ నవంబర్ 20 (ప్రజామంటలు):** ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా భాజపా అభ్యర్థి మర్రి శశిధర్ రెడ్డి కి మద్దతుగా సనత్ నగర్ నియోజకవర్గంలో సోమవారం రోడ్ షో నిర్వహించారు. అభ్యర్థి మర్రి శశిధర్ రెడ్డి తో కలిసి ప్రచార రథంపై బన్సీలాల్ పేట లోని జబ్బర్ కాంప్లెక్స్ నుంచి రాణిగంజ్, మహంకాళి ఆలయం, సింధీ కాలనీ, పాటిగడ్డ, బేగంపేట, అమీర్ పేట , బల్కంపేట మీదుగా సనత్ నగర్ జెక్ కాలనీ లోని మహాత్మాగాంధీ విగ్రహం వరకు కిషన్ రెడ్డి రోడ్ షో నిర్వహించారు. అనంతరం జెకా కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అభ్యర్థులు గెలిస్తే అమ్ముడుపోతారని, భారాస ఎమ్మెల్యేలు గెలిస్తే కేసీఆర్ కుటుంబానికి కొమ్ముకాస్తారని ఆరోపించారు. ప్రజలు స్పష్టంగా మార్పు కోరకుంటున్నారని, కేసీఆర్ కుటంబ, అవినీతి పాలనకు వ్యతిరేకంగా ప్రస్తుత ఎన్నికల్లో తీర్పునివ్వబోతున్నారన్నారు. రాష్ట్రంలోని అనేక జిల్లాల్లో కాంగ్రెస్ పార్టీ కనుచూపు మేరలో కూడా కనిపించడం లేదన్నారు. భాజపాను ప్రజలు కోరుకుంటున్నార ని, నగరంలో కూడా మెజారిటీ సీట్లను కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఈ సారి ఎన్నికల్లో ఎంఐఎం సీట్లను కూడా తగ్గిస్తామన్నారు. రాష్ట్రంలో జరిగే భాజపా ప్రచార కార్యక్రమాలకు ప్రధాని నరేంద్ర మోదీతో పాటు హెూం మంత్రి అమితా, భాజపా జాతీయ అధ్యక్షులు నడ్డాలతో పాటు కేంద్ర మంత్రులు, వివిధ రాష్ట్రాల ముఖమంత్రులు హాజరుకానున్నారనిన్నారు. సనతనగర్ అభ్యర్థి మర్రి శశిధర్రెడ్డి మాట్లాడుతూ.... ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలో దేశం ప్రపంచంలోనే శక్తివంతంగా ఎదుగుతోందన్నారు. స్థానికంగా కూడా ప్రజలు మార్పు కోరుకుంటున్నారని చెప్పారు. రోడ్ షోలో భాజపా జిల్లా అధ్యక్షులు బూర్గుల శ్యామసుందర్, కార్పొరేటర్లు సరళ కేతినేని, చీర సుచిత్ర, భాజపా పార్లమెంట్ కన్వీనర్ రాజశేఖర్ రెడ్డి, అసెంబ్లీ ఇన్చార్జ్ సురేష్, నియోజకవర్గం కన్వీనర్ శ్రీశైలం గౌడ్, పాల్గొన్నారు.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL 2021/81092, PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com